


16వ పేజీలో...

## నరసింహా వతారంలో పర్ణశాల రామయ్య

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 17, డిసెంబర్ 2023 16 పేజీలు



## నరసింహావతారంలో భక్తులను దీవించిన.. భద్రాద్రి రామయ్య

పులకరింప జేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

నేడు వామనావతారంలో దర్శనమివ్వనున్న రాముడు

16వ పేజీలో...



2 లో..

## ఇక నుంచి పల్లెల్లో.. ప్రజావాణి

### నెలలో రెండు రోజులు నిర్వహణ
### అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు

**ఖమ్మం, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. హైద్రాబాద్ ప్రజా భవన్ వద్ద వారంలో రెండు రోజుల పాటు ప్రజా వాణి నిర్వహించి సమస్యలపై ప్రజలు అందజేసే వినతిపత్రాలను స్వీకరిస్తున్నారు. పెద్ద ఎత్తున ప్రజలు సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తుండడంతో స్పందన లభిస్తుంది. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా ప్రజాభవన్‌కు చేరుకుని బారులు తీరి వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో నిర్వహించిన సమావేశంలో పట్టణ, గ్రామ స్థాయిల్లో కూడా ప్రజా వాణి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర రాజధానికి వచ్చి సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాలంటే దూరభారంతో పాటు సమయం తీసుకుంటుంది. ఈ క్రమంలో పట్టణ, గ్రామాల స్థాయిల్లో ప్రజావాణి నిర్వహిస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించవచ్చని హైద్రాబాద్ వరకు రావాల్సిన అవసరం ఉండదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ప్రతి నెలలో రెండు రోజుల



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

### తప్పించుకున్న మావోయిస్టులు

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. కూంబింగ్ లక్ష్యంగా అడవి బాట పట్టిన పోలీసులకు పెద్ద కొర్మా అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రత బలగాలకు మావోయిస్టులకు తారస పడడంతో ఇరువురి మధ్య కొద్ది సేపు ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసుల దాడి నుండి మావోయిస్టుల చాకచక్యంగా తప్పించుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతుందని బీజాపూర్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలించగా మావోయిస్టులకు సంబంధించిన నిత్యావసర వస్తువులు పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. కాగా ఈ ఘటన శనివారం రాత్రి జరగడంతో ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఈ ఎదురు కాల్పుల్లో గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి మొడియం దినేష్, ఏల్‌వోఎస్ కమాండర్, దూల కారం పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైందని బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.



8వ పేజీలో...

## నేడు భద్రాచలంలో మంత్రి తుమ్మల పర్యటన



8వ పేజీలో...

## తాలిపేరు కింద కొత్తగా పంటలు సాగు చేయవద్దు

-ఆయకట్టు రైతుల సమావేశంలో కార్యనిర్వహాక ఇంజనీర్

## స్వేచ్ఛగా వాయువులు పీల్చేలా స్వేచ్ఛ తెలంగాణ కావాలి



8వ పేజీలో...

- శాసనసభ సమావేశాలు ఆరోగ్యవంతమైన, నిర్మాణ పద్దతిలో జరగాలి
- శాసనసభలో ప్రసంగించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, డిసెంబర్ 16 – ప్రభాతవార్త:**

కొత్త ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే... ఇంకా ఏమీ అమలుకాకముందే ప్రజల్లో ఆనంద భావన కనిపిస్తోందని, వారు పంజరం నుంచి బయటపడినట్లుగా భావిస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.

# ఇక నుంచి పల్లెల్లో ప్రజావాణి

(మొదటి పేజీ తరువాయి..)

పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజావాణి సభలు నిర్వహిస్తే క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ప్రజల నుండి వచ్చే విన్నపాలు, ఫిర్యాధులు డిజిటలైజేషన్ చేయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు స్టేటస్‌ను తెలపాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైద్రాబాద్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఈ విషయమై ముఖ్యమంత్రి చర్చించారు. పట్టణ, గ్రామ స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఏర్పడడంతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. ఎంతో మంది రేషన్ కార్డుల నిమిత్తం ధరఖాస్తులు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ముందు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఎంతో మంది అర్హులు తెల్లరేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు అవసరం ఉండడంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా త్వరలో కొత్త రేషన్ కార్డులు మంజూరుకు చర్యలు తీసుకుంటుంది. అంతే కాకుండా గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎంతో మంది అర్హులకు అందలేదు. గత ప్రభుత్వం లాటరీ పద్దతిలో లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడంతో అర్హులైన కొందరు ఇళ్లు రాక నష్టపోయారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అన్ని గ్రామాల్లో అర్హులందరికీ అందజేయాలని ప్రజావాణిలో వినతులు వెల్లువెత్తుతున్నాయి. ఫించన్‌ల కోసం భారీ సంఖ్యలో ధరఖాస్తులు చేసుకున్నారు. వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఫించన్ల కోసం ధరఖాస్తులు చేసుకుని నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫించన్‌లను పెంచుతున్నట్లు మేనిఫెస్టోలో పేర్కొన్న నేపధ్యంలో ఫించన్లు మంజూరు చేయాలని వినతులు వెల్లువెత్తుతున్నాయి. బిసిల్లోని 14 కులాల వారు రెండవ విడతలో లక్ష రూపాయలు ఆర్ధిక సహాయం మంజూరు చేయాలని కోరుతున్నారు. ధరఖాస్తులు చేసుకున్న వారు మూడు నెలలుగా ఆర్ధిక సహాయం మంజూరుకై ఎదురు చూస్తున్న నేపధ్యంలో ప్రభుత్వం స్పందించాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు. ఎంతో మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలు రాసేందుకు సిద్దంగా ఉన్నారు. నోటిఫికేషన్లను జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని గతంలో వాయిదా పడిన పోటీ పరీక్షలన్నింటిని వెంటనే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో విన్నవిస్తున్నారు. జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేయాలంటున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రకటించి ఒక్కొక్కటిగా నోటిఫికేషన్‌లు జారీ చేసి భర్తీ చేయాలంటున్నారు. నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వ ంపై ఎంతో ఆశలు పెట్టుకున్న నేపధ్యంలో ఏ మేరకు న్యాయం చేయనుందో నిరుదో ్యగులు వేచి చూస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచ్‌లు వివిధ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, అప్పుల ఊబి నుండి గట్టెక్కించాలని పలువురు సర్పంచ్‌లు విన్నవించారు. రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో పల్లెవెలుగు బస్సుల సంఖ్యను పెంచాలని, అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలని, మద్యాహ్న భోజన పథక కార్మికుల బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని మరెన్నో సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజావాణిలో విన్నవిస్తున్నారు. దీంతో స్పందించిన ప్రభుత్వం పట్టణాలు, గ్రామ స్థాయిల్లోనే ప్రజావాణి నిర్వహిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండడంతో పాటు క్షేత్ర స్థాయిలోనే సమస్యలు పరిష్కరించవచ్చనే ఆలోచనకు వచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో త ్వరలో షెడ్యూల్‌ను నిర్ణయించి నెలలో రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామస్థాయిల్లో ప్రజావాణి నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుండి ధరఖాస్తులను సీ ్వకరించేందుకు నమూనా పత్రాన్ని రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నమూనా పత్రాలను రూపొందిస్తు న్నారు. ప్రజావాణితో క్షేత్రస్థాయిలో ఎక్కువ మొత్తంలో సమస్యలు పరిష్కారం కానున్నాయి. ప్రతి ఒక్కరు హైద్రాబాద్ వెళ్లకుండా ఉండేందుకు పట్టణ, గ్రామ స్థాయిల్లో ప్రజావాణి ఉపయోగపడనుంది.



## హెచ్‌ఐవీపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, డీఎం అండ్ హెచ్‌వో డీపీఎం ఆదేశాల మేరకు ఎస్‌ఎస్‌హెచ్ ఏపీసీ -2 ఆధ్వర్యంలో హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. మండల పరిధిలోని ములకపాడు సెంటర్‌లోని సెక్యూర్ ఎన్‌జీవో పీఎం వీ.నవీన్ ఆటో యూనియన్ సభ్యులకు, గ్రామ ప్రజలకు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. ములకపాడులో కమ్యూనిటీ కొంత వివక్షకు గురవుతుందని హై గ్రూప్స్ ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులు, సమస్యలపై ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్యూర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసిరెడ్డి వెంకటపతి వర్ధంతి



మధిర రూరల్, ప్రభాతవార్త

మండల పరిధి నక్కలగరుబు (బుచ్చిరెడ్డిపాలెం)లో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఐ నాయకులు వాసిరెడ్డి వెంకటపతి 27వ వర్ధంతి వేడుకను ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వెంకటపతి విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు ప్రముఖ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, సంపసాల రామకృష్ణ, యరదేశి మల్లిఖార్జున్, దేవిశెట్టి మల్లయ్య, శివకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఈ నెల 17న ఎఐటియుసి, సిఎస్‌సి హెల్త్ క్యాంపు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికులు, ఇతర నిర్మాణ కార్మికులు, సంక్షేమ బోర్డులోని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారందరూ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి నిర్వహించే మెగా హెల్త్ కా ్యంపును సద్వినియోగం చేసుకుని కార్మికులంతా ఆరోగ్యంగా ఉండాలన్నారు. బివోసి కార్డు ఉన్న వారికి మాత్రమే క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ రంగ కార్మిక నాయకులు షేక్ జానీ, రేవూరి వెంకటాచారి, గుంజ నాగరాజు, మల్లయ్య, పొదిల సైదులు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## నైతిక విలువలతోనే జీవన నైపుణ్యాలు

కోదాడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తేజ విద్యాలయలో శనివారం జీవన నైపుణ్యాల మెరుగులో నైతిక విలువల పాత్ర అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరులోని ఇస్కాన్ ప్రచారకులు నవీన్‌కుమార్, సమీర్‌లు, తేజ అకడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావులు పాల్గొన్నారు. ప్రచారక్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్య జీవన నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు. ప్రచారక్ సమీర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో పిల్లల ఆలోచనా విధానం సత్ప్రవర్తనతో కూడి ఉంటే మరింతగా జీవన నైపుణ్యాలు అలవడతాయన్నారు. అనంతరం ఇటీవల రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు గెల్చుకున్నవిద్యార్థులకు బహుమతులను ప్రధానంచేశారు.



## సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం

కోదాడ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కోదాడ పట్టణ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ చిట్టాబత్తిని సుబ్బరామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఆయన 14వ వర్ధంతి సందర్భంగా రాజీవ్‌చౌక్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బరామయ్య కోదాడ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా, కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ట్రస్టు బోర్డు సభ్యులుగా సేవలందించారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించారు. నేటి తరం నాయకులు సుబ్బరామయ్యను ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారు కుటుంబ సభ్యులు వరప్రసాద్, నర్సింహరావు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు సతీష్, బషీర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ఉద్యమం విద్యార్థి లోకం నడిపించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఎంజియు సోషల్ వర్క్ శాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సంయుక్త ఆ్ధరవ్యంలో "సుస్థిర భవిష్యత్తు కొరకు పర్యావరణ కార్యాచరణ" అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిని ్సపాల్ కే.అరుణప్రియ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన వక్త ఆచార్య డివి.రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ఐటి బెంగళూరు వారు మౌళిక సదుపాయాలు పార్యవరణంపై ప్రభావం అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహితమైన మౌలిక వసతుల రూపకల్పనకు మరిన్ని ప్రయోగాలు జరగాల్సిన అవసరం ఉంది అన్నారు. మౌళిక సదుపాయాల రూపకల్పన దేశగతిని ప్రగతిని నిర్దేశిస్తున్నప్పటికీ పర్యావరణంకి హాని సైతం అదే స్థాయిలో కారకంగా మారుతున్న సత్యాన్ని గ్రహించాలని అన్నారు. ఈ రంగంలో మెరుగైన పరిశోధనలు జరగాల్యిసన అవసరం ఉందని అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ప్రతినిధి శ్రీ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి లోకం ఈ ఉద్యమాన్ని ముందుకు నడపాలని సూచించారు. స్థానిక పర్యావరణ వేత్త ఉద్యమకారుడు మిట్టపల్లి సురేష్ మాట్లాడుతూ పర్యావరణహా ఇతమైన జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు. పర్యావరణహితమైన వస్తువులను వాడటం ప్రోత్సహించడం అవసరమన్నారు. విశ్వవిద్యాలయాలలో అటువంటి మార్పులకు వేదికలై సమాజానికి ఒక దిక్సూచిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ హెడ్ డా॥నవీన్ కుమార్, డా॥శ్యాంసుందర్, నవీన్ కుమార్, సైదిరెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి: మరొకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా మరోకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. లారీ డ్రైవర్ లారీని బస్టాండ్ సెంటర్ సమీపంలో ఎటువంటి ప్రమాద హెచ్చరికలు చూపకుండా ప్రధాన రోడ్డుపై పార్కింగ్ చేసి ఉంచాడు. వరంగల్ నుంచి ఏన్కూర్ వైపు కోళ్ల లోడ్‌తో వెళ్లుతున్న బొలేరో ట్రాలీ ఆ లారీని ఢీకొంది. దీంతో ట్రాలీలో ప్రయాణీస్తున్న బయ్యారం మండలం చర్లపల్లికి చెందిన కురసం





వెంకన్న (40) అక్కడిక్కడే మృతి చెందగా గోగుల సాయి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య కార్తీక స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించి ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ ఐనాల కృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీక్కతోనే ములుగు అభివృద్ధి

**సీతక్క మంత్రి కావడం పేద ప్రజల అదృష్టం**
**కరోనా సమయంలో మథర్ థెరిస్సాగా నిలిచింది**
**బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టింది**
**కాంగ్రెస్ పాలన లోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి**
**ఆరు గ్యారంటీ స్కీములు అమలు చేయడం హర్షణీయం**
**కిసాన్ సెల్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి**
**వెంకటాపూర్ మండల ఎంపీటీసీ I జంగిలి శ్రీలత**



**వెంకటాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన ఎన్నికలో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన డా. దనసరి అనసూయ సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కావడం ములుగు జిల్లా ప్రజల అదృష్టమని ములుగు జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు జంగిలి రవి, వెంకటాపూర్ మండల ఎంపీటీసీ 1 జంగిలి శ్రీలత అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో వారు ప్రభాతవార్త విలేకరితో మాటా ్లడుతూ చదువుకునే రోజుల్లోనే ఉద్యమ బాట పట్టి పేదల పక్షాన ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన సీతక్కకు పేద ప్రజలంటే ప్రాణమని వారు తెలిపారు. సీతక్క రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ములుగు కు రావడాన్ని ప్రతి ఒక్కరు హృద యపూర్వకంగా స్వాగతించాల్సి న విషయమని వారు అన్నారు. ఇన్నేళ్లుగా కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని, మాటల ప్రభుత్వంగా కేసిఆర్ పాలనలో ప్రజలకు అర్థమయ్యిందని, అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వారు పేర్కొన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని, సీతక్క ఆధ్వర్యంలో ములుగు అభివృద్ధి పథంలో నడుస్తుందని వారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు నానా అవస్థలు పడ్డారని. ప్రధానంగా రైతులు, నిరుపేద ప్రజలు, నిరుద్యోగులు, విద్యార్థులకు ఒరిగింది ఏమీ లేదని వారు ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీకి నష్టం జరుగుతదని తెలిసినా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని వారు తెలిపారు. ములుగు ఎమ్మెల్యేగా సీతక్క ప్రతి పక్షంలో తనవంతు పాత్ర పోషించి కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేశారని అన్నారు. ప్రజా నాయకురాలని, నిస్వార్థంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన నాయకురాలని వారు కొనియాడారు. ములుగు ప్రాంతం అన్ని రకాలుగా వెనుకబడిందని, ప్రత్యేక రాష్ట్రంలో నైనా అభివృద్ధి చెందుతుందని అనుకుంటే అభివృద్ధి కాలేదని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయకపోవడం, నిరుద్యోగులకు ఉపాధి లేకపోవడం, రైతు ఆత్మహత్యలు వంటి సమస్యలతో రాష్ట్రం అల్లకల్లోలం అయిందని జంగిలి రవి, జంగిలి శ్రీలత అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీములను ఒక్కటొక్కటి అమలు చేయడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. కరోనా సమయంలో ములుగు జిల్లాలో ఆదివాసీ గిరిజనులు, నిరుపేదలు, అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంత్రి సీతక్క నెత్తిన నిత్యావసర వస్తువులు మూటలు పెట్టుకొని వాగులు వంకలు దాటుతూ, కొండలు కోనలు ఎక్కుతూ ప్రజల వద్దకెళ్లి సరుకులు, దుస్తులు అందజేసి ఆదుకుందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ర ంతో పాటు ములుగు జిల్లాలో మంత్రి సీతక్క, సిఎం రేవంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రజలు కోరుకునే పాలనలో అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**దళారులను ఆశ్రయించి మోసపోవద్దు**
**కొనుగోలు కేంద్రాలలోనే గిట్టుబాటు ధర**
**ఏ గ్రేడుకు రూ. 2203లు, బి గ్రేడుకు 2183లు**
**ములుగు పీఏసీఎస్ ఛైర్మన్ బొక్క సత్తిరెడ్డి**



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు ప్రాథమిక వ్యవసాయ సహకారం కేంద్రం ఛైర్మన్ బొక్క సత్తిరెడ్డి అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, ఛైర్మన్ సత్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం పరిధిలోని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని పేరొ ్కన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి గిట్టు బాటు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడు ధాన్యం క్వింటాలకు రూ. 2203 లు, బి గ్రేడు ధాన్యం క్వింటాలకు రూ. 2183 లు చెలి ్లస్తామని, ధాన్యం కొనుగోలు తరువాత వీలైనంత త్వరలో రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ మర్రి రాజు, డైరెక్టర్లు వేల్పూరి సత్యనారాయణ రావు, ముస్కుల రమేష్, సీఈఓ తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు: ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**
ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ శివారులో శనివారంచోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. వ్యవసాయ పొలం నుంచి ట్రాక్టర్ ను డ్రైవర్ రోడ్డు ఎక్కిస్తుండగా ఆ రహదారిలోప్రయాణీస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో ట్రాక్టర్‌ను నడుపుతున్న పాలడుగు రంగయ్య తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతనిని స్థానికులు 108లో చికిత్స నిమిత్తంఖమ్మం వైద్యశాలకు తరలించారు.

### డాక్టరేట్ అందుకున్న కల్లూరు వాసి



**కల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
కల్లూరు పట్టణ పరిధిలోని రాధాకృష్ణమూర్తి బజారుకు చెందిన శీలం రామారావు డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో వృక్ష శాస్త్ర విభాగం నందు అరుదైన డాక్టరేట్ అవార్డును పొందటం పట్ల పట్టణ గ్రామీణ ప్రాంత సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అభినందించారు.

### టైర్ పగిలి బోల్తా పడిన లారీ

**భారీగా ట్రాఫిక్ జామ్**

**- చర్యలు చేపట్టిన ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన కానిస్టేబుల్ బాలాజీ...**



**తల్లాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**
మండల పరిధిలోని మిట్టపల్లి సెంటర్లో ఓ లారీ టైర్ పగిలి బోల్తా పడింది. దీంతో రాష్ట్రీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న తల్లాడ కానిస్టేబుల్ బాలాజి వెంటనే స్పందించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. లారీను జేసిబి సహాయంతో తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు

**తల్లాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



మం డల పరిధి లోని మల్లా రం గ్రా మంలో రాజీవ్ గాంధి విగ్రహం వద్ద తల్లాడ లయ న్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి డయాబెటిస్ నిర్ధారణ పరీక్షలు చేయగా ముగ్గురు వ్యక్తులకు షుగర్ ఎక్కువగా ఉన్నట్లు గురించి వారిని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి మిట్టపల్లి నరసింహారావు, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, లయన్ మిత్రులు పసుపులేటి నరసింహారావు, షేక్ మస్తాన్, తోట మురళి, గ్రామ పెద్దలు పూనాటి రామారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## వైభవోపేతంగా శ్రీరాజా తూము లక్ష్మీనృసింహా దాసు 233వ జయంతి ఉత్సవాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శనివారం రాజా శ్రీతూము లక్ష్మీనృసింహాదాసు స్వామి వారి 233వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారి కుటుంబసభ్యుల సమక్షంలో ఈ వేడుకలు జరగగా ముందుగా దేవస్థానంలోని బేడా మండపంలో స్వామి వారి 108 మంది వారసులు ప్రాతఃకాలం ఆరాధన అనంతరం స్వామి వారి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం చిత్రపటంతో మేళతాళాలు, కోలాటాల నృత్యాల నడుమ స్వామి వారి కీర్తనలు పాడుతూ గిరి ప్రదక్షణ చేసి శ్రీరాజా తూము లక్ష్మీనృసింహా దాసు, కంచర్ల గోపన్న(రామదాసు) విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం తాతగుడి సెంటర్‌లోని తాతగుడికు చేరుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. భక్త రామదాసు భద్రాద్రి దివ్యక్షేత్ర నిర్మాణం అనంతరం దేవస్థాన వ్యవస్థ కుంటుపడితే రాజా శ్రీతూము లక్ష్మీనృసింహాదాసు వారే దశమత ఉత్సవాలు అయిన 10 రకాల పూజా కార్యక్రమాలు, సేవలు ప్రచురించి ప్రారంభించారని తెలియజేశారు. ఇప్పటికి కూడా ఆయన కీర్తనలే ఉదయం సుప్రభాత సేవ నుండి పవళింపు సేవ వరకు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాకలో కిన్నెరసాని వాగు నుండి అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శనివారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. అక్రమ ఇసుక తరలిస్తున్న సమాచారం అందుకున్న ఎస్ఐ రాజ్‌కుమార్ తమ సిబ్బందితో దాడి చేసి ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పిల్లల దత్తత పట్ల అవగాహన

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



డబ్ల్యూసీడీ వేర్ ఆర్ ఇండియా చిల్డ్రన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ గాదె ప్రేమలత రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ పద్మ శ్రావణిలు కలిసి శనివారం పట్టణంలోని రాఘవ నిలయంలో దత్తత ప్రక్రియ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఇన్చార్జిలుకి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల దత్తత అంటే ఏమిటి, వివిధ రకాల దత్తత చట్టాల గురించి, అలాగే దత్తత తీసుకున్న తర్వాత వారిని తీసుకోకముందు కార్యక్రమాలు, వారిని ఏ విధనమైనటువంటి హక్కులతో పొందాలి, వారికి కార మార్గదర్శకాలు ఏమిటి, జే జే ఆక్ట్, జే జే మోడల్ రూల్స్ అనే అంశాలపై విశ్లేషణ జరిగింది. అదేవిధంగా డీసీపియు యూనిట్ యొక్క విధులు, పనులు విధానం గురించి దానికి చైల్డ్ కేర్ ఇన్సిట్యూషన్స్ ఎలా సహకరించలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయలక్ష్మి, డిసిపిఓ హరికుమారి, స్పెషల్ లైసెడ్ అడాప్షన్ ఏజెన్సీ, పీఓఐసి వినోద్ కుమార్, పిఓఎన్ ఐసీ శేషయ్య, ఎల్‌సిపిఓ శివకుమారి, జిల్లా నలుమూలల నుంచి చైల్డ్ కేర్ ఇన్సిట్యూషన్ సభ్యులు, ఇన్చార్జిలు, లీగల్ అడ్వైజర్స్ పాల్గొన్నారు.

## షుగర్‌వ్యాధి నిర్ధారణ - రక్తదాన శిబిరం

*జనగామ టౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని స్థానిక వీవర్స్‌కాలనీలోని గుడివద్ద శనివారం ఉదయం అయ్యప్పస్వాములు, లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ మిలీనియం అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, కోడం శ్రీనివాస్ ఆధ్వర్యంలో షుగర్‌వ్యాధి నిర్ధారణ- రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ రీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ రక్తదానం వల్ల మీకు ఏమీ ఖర్చు ఉండదని, ఒకజీవితాన్ని కాపడుతుందన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 20యూనిట్ల రక్తాన్ని సేకరించగా 55మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, రక్తదాతలు కామిని సమ్మయ్య, రచ్చ సత్యనారాయణ, వంగ యుగేంధర్, బొంతపల్లి వెంకటేశ్, రచ్చ శ్రీనివాస్, మచ్చకుమార్, ఉమేష్, గాదె నర్సింహులు, బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు రత్నం పాల్గొన్నారు.



## ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

*కొడకండ్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త :*



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ్‌గౌడ్ శనివారం వేర్వేరుగా హైదరాబాద్‌లో పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొండా సురేఖలను కలిసి పూలబొకేలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ కులగణన కొరకు అసెంబ్లీలో తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని వారిని కోరినట్లు తెలిపారు. జనగామ జిల్లాకు సర్దార్‌సర్వాయి పాపన్న పేరును ప్రకటించడమే కాకుండా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతున్న ఎంపీటీసీని పరామర్శించిన ముత్తిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు 16 ప్రభాతవార్త :*



మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన ఎంపీటీసీ చల్లా సక్కుబాయి గత వారం రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆస్పత్రికి చేరుకుని సక్కుబాయిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంతో ఉండాలని సూచించారు.

## చిరాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ అందజేత

*జూలూరుపాడు, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చిరాగ్ ఫౌండేషన్ యూఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, హెచ్‌ఎం. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

*భూపాలపల్లి, డిసెంబర్16, ప్రభాతవార్త*




భూపాలపల్లి ఏరియాలో డిస్మిస్ అయిన 47 మంది డిస్మిస్ కార్మికులకు తక్షణమే ఉద్యోగ అవకాశం కల్పించాలని ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో ఐఎఫ్‌టియు, జిఎల్‌బికేఎస్, ఏఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సాధినేని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సొమ్ముతో జల్సాలు చేస్తుందని, బిఐఎఫ్ఆర్ నుండి సంస్థను బయటకు తీసుకువచ్చి గత 25 ఏళ్లుగా లాభాల బాటలో తీసుకురావటం జరిగిందని అన్నారు. సింగరేణి ఆర్జించిన లాభాల్లో 49666 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించారని, కార్పోరేట్, ఆసుపత్రులు, బడా కాంట్రాక్టర్‌లకు సింగరేణి సొమ్మును దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. పాలక ప్రభుత్వాలు బొగ్గు పరిశ్రమను సజీవ సమాధి చేసి ఆస్ట్రేలియా నుండి మోడి బినామి సంస్థలైన అధాని బొగ్గును 30 వేల చొప్పున దిగుమతి చేసుకోవటం అత్యంత దుర్మార్గమని అన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా యాజమాన్యంకు కొమ్ముకాస్తున్న సంఘాలను ఈ ఎన్నికల్లో ఓడించాలని, విప్లవ కార్మిక సంఘాలు బలపరుస్తున్న చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంకు చంద్రగిరి శంకర్ అధ్యక్షత వహించగా నాయకులు ఆరెల్లి కృష్ణ, సిహెచ్ నర్సింగం, రామిశెట్టి సమ్మయ్య, బుర్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, డిసెంబర్16, ప్రభాతవార్త*

ఈనెల 23న జరిగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్‌జీవో కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలని జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ అన్నారు. శనివారం టిఎన్‌జీవో భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించటం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 23న జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంకు జిల్లా కలెక్టర్, ఎంఎల్ఎ, ఎంఎల్‌సి తదితరులు హాజరు అవుతున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అద్యక్షులు సామ్యేల్, ములుగు జిల్లా అద్యక్షులు జ్ఞానేశ్వర్‌సింగ్, కార్యదర్శి హరిక్రిష్ణ, కోశాధికారి దశరధరామారావు, ఉపాద్యక్షులు శ్రీనాద్, సత్యనారాయణ, వైస్ ప్రసిడెంట్ అలివేలు, జాయింట్ సెక్రటరీ మనీషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ జమల్, అన్వర్‌బేగ్, సీటి యూనిట్ అద్యక్షులు పోలు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతా ఆర్డీవోనే.. మాకు సంబంధం లేదు

**-తహసిల్దార్, సిబ్బంది**

**-డెత్, ఫ్యామిలీ, కుల ఆదాయం సర్టిఫికేట్‌ల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపాటు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి :

మండల కేంద్రంలో పనిచేస్తున్న తహసిల్దార్ సిబ్బంది పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు. వివరాలలోకి వెళితే స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వివిధ రకాలైన సర్టిఫికేట్‌లకు వెళితే సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు. వారు పనిచేయడంలో నిర్లక్ష్య వైఖరి చేస్తున్నట్లు రైతులు ఆరోపణలు చేస్తున్నారు కార్యాలయంలో డెత్ సర్టిఫికేట్, ఫ్యామిటీ మెంబర్ సర్టిఫికేట్ మొదలుకొని సర్టిఫికెట్ల కోసం ఏళ్ళు గడిచినా సర్టిఫికేట్లు అందడం లేదని, ఇదేమి అని అడిగితే ప్రజలపై దురుసుగా సిబ్బంది ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో కేవలం భూమి రిజిస్ట్రేషన్‌ల కోసం పనిచేస్తుందని ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏలను పదోన్నతులు ఏర్పాటు చేయడం క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించడంలో విఫలం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో నిర్లక్ష్య వైఖరి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వం 19వ జీవో వీఆర్ఏ, వీఆర్వోలను



జూనియర్ అసిస్టెంట్‌లు ఏర్పాటు చేయగా పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారని, అలాగే ధరణిలో మార్పు చేర్పు చేయకపోవడం ప్రజలు 10 గుంటలు, 20 గంటలు భూములు కోల్పోయే పరిస్థితి కనిపిస్తున్నాయని, ఇప్పటికైనా రారాష్ట్ర ప్రభుత్వం, తహసిల్దార్ కార్యాలయాలపై దృష్టి సారించి వివిధ రకాలైన సర్టిఫికేట్‌లను ఎప్పటికప్పుడు పంపిణీ చేసే విదంగా సంబంధిత అధికారులు చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# నిర్లక్ష్యానికి గురవుతున్న కొత్తకొండ

**-బస్టాండ్ భవనం లేకపోవడం**

**-నిరంతరం వేలాది భక్తులు తరలిరావడం ప్రత్యేకత**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:


తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయం ఉండడం కొత్తకొండ ప్రత్యేకత. కాకతీయుల కాలంలో వీరభద్రుడి పురాతన దేవాలయం నిర్మించడం జరిగింది. కోరికలు తీర్చే కోర మీసాల దేవుడిగా కొలుస్తూ వేలాదిమంది భక్తులు సంవత్సరం పాటు నిరంతరం దర్శనమిస్తుంటారు. కానీ వారంలో ప్రతి సోమవారం దర్శించుకోవడం వల్ల కోరికలు నిర్వాహకతాయని కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక పూజలు జరిపి దర్శించుకుంటారు. సంక్రాంతి పర్వదినాన నెలరోజులపాటు హైదరాబాద్ నిజాంబాద్, ఆదిలాబాద్, సిద్దిపేట్, జనగాం, కరీంనగర్ వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఎడ్ల బండ్ల ద్వారా ఈ ప్రాంత భక్తులు తరలి వస్తుంటారు. కొత్తకొండ వీరభద్రుడు దేవస్థానంకు భక్తుల సౌకర్యార్థం శాశ్వతమైన బస్టాండ్ లేకపోవడం నిర్లక్ష్యానికి గురైందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం వాతావరణ పరిస్థితులను అనుకూలంగా ఉండేందుకు వర్షానికి ఎండకు చలికి నీడ కోసం రక్షణగా బస్టాండు ఆవశ్యకమైనంది ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్తకొండ దేవస్థాన ప్రాంగణంలో సౌకర్యాల కల్పించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.



# ఆర్థిక,సామాజిక ప్రజాస్వామ్యమే నిజమైన ప్రజాస్వామ్యం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :

రాజకీయ ప్రజాస్వామ్యంతోపాటు ఆర్థిక,సామాజిక ప్రజాస్వామ్యమే నిజమైన ప్రజాస్వామ్యం అని విశ్రాంత చరిత్ర విభాగ అధ్యాపకులు, మానవ హక్కుల కార్యకర్త అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు ఎ.చంద్రశేఖర్ అన్నారు. కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ కె.బాలగోపాల్ 13వ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో మానవ హక్కులు ప్రజాస్వామ్యం అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేస్తూ ప్రజాస్వామ్యం ఒక జీవన విధానం అన్నారు. చట్టం ఆచరణలో కావాలని అన్నారు. అటవీ సంపదపై సాధికారిత, వైవిద్యత కాపాడాలని అన్నారు. ఆదివాసిల ఉనికి వెళ్లిపోతుందని అన్నారు. ఆదివాసిలు ప్రజాస్వామ్యంలో అంతర్భాగం అన్నారు. అటవీ సంరక్షణ సవరణ చట్టం సంరక్షణ చట్ట కాదన్నారు. కార్పోరేట్ రంగానికి ఇవ్వడానికి వెసలుబాటు కల్పిస్తుందని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో చాలా లోపాలు ఉన్నాయన్నారు. సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య జి.హరగోపాల్ మాట్లాడుతూ పర్స్పెక్టీవ్ సంస్థ జరుపు కార్యక్రమాలు




వివరించారు. డాక్టర్ బాలగోపాల్ పుస్తకాలు బహుళ జనాదరణ పొందినవని, చదవడం జీవితంలో భాగం కావాలన్నారు. నిరంతరం విద్యార్థిగా ఉండాలని అన్నారు. జీవితం విలువైనది అని, మల్టీ దిస్సిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. న్యాక్ మాజీ సంచాలకులు ఆచార్య వీఎస్.ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బాలగోపాల్ నోబెల్ మాన్ అన్నారు. సభ అధ్యక్షులు వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ గొప్ప మానవతా వాధి డాక్టర్ కె.బాలగోపాల్ నేటి విద్యార్థులు ఆయన చరిత్రను తెలుసుకోవడం ఆవశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ బాలగోపాల్ సతీమణి డాక్టర్ వసంతలక్ష్మితోపాటు జి.జ్యోతి, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బీఎమ్ఎస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఆడగాని జనార్ధన్‌రావు**

పరకాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి బిఎమ్ఎస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఆడగాని జనార్ధన్ రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసి బస్సుల్లో మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత పథకాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఆటో మీటర్ల చార్జీలు పెంచారని పదేళ్లుగా ఉన్న ప్రభుత్వం ఆటో డ్రైవర్లను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఏడు లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచాయని తెలి పారు. కర్ణాటక రాష్ట్రంలో మాది రిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల కుటుంబాలకు స్వయం ఉపాధి పథకాలు అందించాలని కోరారు. ఆటో, జీపుల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న అనేక మంది ఆటో టాక్సీ జీపుల డ్రైవర్లు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఆటో టాక్సి జీపుల డ్రైవర్ల దయనీయ పరిస్థితికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబాల పరిస్థితి రోడ్డున పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదకరమైన పరిస్థితి నెలకొందని మార్పు కోసం టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు పట్టం కట్టిన దరిమిలా ఆటో డ్రైవర్ల దయనీయ పరిస్థితిని చక్కదిద్దడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో ఇదొక ఉద్యమంగా మారక ముందే ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అడగాని జన్దాన్‌రావు కోరారు.




## క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



బోనకల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో క్రీస్తుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వృద్ధులకు, వికలాంగులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రదర్ కుక్కల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా తమ ఊరుని, కన్నతల్లిని మరిచి పోకూడదని, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. నిరుపేదలకు, వృద్ధులకు, వితంతువులకు తమవంతు ప్రతి సంవత్సరం ఎప్పటికపుడు సేవ చేయడం దేవుని సేవ చేయడం దేవుని వాక్యంలో కూడా ఇలా సేవ చేయాలని ఆశిస్తున్నామని అన్నారు. అనంతరం వృద్ధులతో కలిసి భోజనం చేశారు. తమ కన్నకొడుకు లాగా అందరికి ప్రతి సంవత్సరం ఎంతో ప్రేమతో బ్రదర్ కోటేశ్వరరావు తనవంతు ఎంతో కొంత సాయం చేస్తున్నారని వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ యువరాజు, క్రీస్తు సంఘం సభ్యులు, వికలాంగులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## దృవపత్రాలు లేకపోతే చర్యలు తప్పవు

వెంకటాపురం(నూగూరు), డిశంబర్16,ప్రభాతవార్త:

మండల పరిధిలో వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అని విధిగా వాహనదారులు వాటిని పాటించకోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటాము అన్నారు ఇందులో భాగంగా శనివారం నాడు మండల కేంద్రంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు అతివేగంగా వాహనాలు నడుపుతున్న,నెంబర్‌ప్లేట్ లేకు ండా సరైనదృవపత్రాలు లేని పదిహేను ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకోని కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రిజిస్రేషన్ చేసుకోని నెంబర్ పోందాలని అలాగే వాహన్‍దారులు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్స్ రెన్స్ ,హెల్మెట్‌ను తప్ప నిసరిగా ధరించాలని అలాగే చిన్న పిల్లలకి వాహనాలు ఇస్తే తల్లి దండ్రులపై కేసులు నమోదు చేస్తాం అని కిరాయికి తిరిగే వాహనాలు తప్పనిసరిగా ఎల్లో నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ఇటువంటి నిబంధనలు పాటించని వాహనాలు, వాహనదారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఈకార్యక్రమంలో అయనతోపాటు స్దానిక పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలి

**జిఎస్పీ రాష్ట కార్యదర్శి పూనెం సాయి**

వెంకటాపురం(నూగూరు), డిశంబర్16,ప్రభాతవార్త:



ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలిపేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అసెంబ్లీ తీర్మాణం రద్దు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. శనివారం నాడు మండల కేంద్రంలో ఎర్పా టు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంకి అయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఓటు బ్యాంక్ కోసం లాంబాడిలను ఎస్టీ జాబితాలో చేర్చి అదివాసీలకి అన్యాయం చేయగా ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వం 11 గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో కలపాలంటు తీర్మాణం చేశారు అని అప్పుడు సభలో ఉండి కూడా అదివాసీ ఎమ్మెల్యేలు నోరుమెదప్‍కపోవడం విడ్డూరంగా ఉంది అని ఇప్పటికే ఇతర కులాలను ఎస్టీల్లో కలపడంతో ఇబ్బందులు ఎదుర్కోంటున్న తరుణంలో మళ్ళి ఇటువంటి చర్యలకి పూనుకోవడం అదివాసీలకి నష్టం కలిగిస్తుంది అన్నారు ఈకుట్రని తోలగించేందుకు అదివాసీ ఎమ్మెల్యేలు పనిచేసి తీర్మాణం రద్దుచేసేందుకు కృషి చేయాలన్నారు. అయనతోపాటు జిల్లా కార్య నిర్వ హణ అద్యక్షుడు పూనెం ప్రతాప్,జిల్లా ప్రదానకార్యదర్శి కంతి వెంకటకృష్ణ పాల్గోన్నారు.




# ముగిసిన జిల్లాస్థాయి గిరిజన క్రీడోత్సవాలు

**- విజేతలకు బహుమతులు అందజేత**



*పాల్వంచ, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగాయి. ఈ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను అభినందించారు. బహుమతి ప్రధానం చేశారు. భద్రాచలం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మీ, దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, వైరా ఏటీడీవో జహీరుద్దీన్, బద్రాచలం ఏటీడీవో నరసింహారావు, ఇల్లెందు ఏటీడీవో రూపాదేవి, ఖమ్మం ఏటీడీవో తిరుమలరావు, జీసీడీవో పీఎంఆర్‌పీ మంగతాయారు, జోనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, నెహ్రూ, పీడీ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ వీరు నాయక్, పీడీలు బుగ్గ వెంకటేశ్వర్లు, బాలసుబ్రహ్మణ్యం, హరికృష్ణ, సైదులు, వెంకటేశ్వర్లు, 70 మంది పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

## ఏరియా స్టోర్స్‌లో టీబీజీకేఎస్ సమావేశం



*కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా స్టోర్స్‌లో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేసి టీబీజీకేఎస్‌ను గెలిపించుకోవాలని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలుపొందిన తర్వాతనే కార్మికులకు మరింత మేలు జరిగిందని చెప్పారు. కారుణ్య నియామకాలు, ఉద్యోగుల వయోపరిమితి పెంపు, బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా నియామం తదితర వాటిని సాధించి పెట్టామన్నారు. బాణం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, నటరాజ్, నరేందర్, డి.శ్రీనివాస్, నరేష్, శంభు కృష్ణారావు, నాగుల శంకర్, నాగేశ్వరరావు, రామేశ్వర్, మోయిన్, నాగరాజు, లిఖిత, సుబ్రహ్మణ్యం, వినయ్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ ఫోటోలు ఏర్పాటు చేయాలి



*ములకలపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :* రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటోలను వెంటనే ఏర్పాటు చేయాలని ములకలపల్లి కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు రేవంత్ ఫోటోలను ఎక్కడా ఏర్పాటు చేయలేదన్నారు. గత వారం రోజుల క్రితం సీఎంగా నూతన బాధ్యతలు చేపట్టిన విషయం మనకు తెలిసిందే. అయినా అధికారులు ఇప్పటివరకు రేవంత్‌రెడ్డి ఫోటోలను కారాలయాల్లో ఏర్పాటు చేయకపోవడంపై వారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టి సీఎం ఫోటోను కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలన్నారు.

## చిరాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ అందజేత

*జూలూరుపాడు, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చిరాగ్ ఫౌండేషన్ యూఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, హెచ్ఎం. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఈ నెల 23 నుంచి అండర్ 17 బాలికల రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు 67వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 17 బాలికల క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ చైర్మన్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారీ ఒక ప్రకటనలో తెలిపారు. 67వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 17 వయసు్సు కలిగిన బాలికల క్రికెట్ పోటీలను అశ్వాపురంలోని భారజల కర్మాగారం క్రికెట్ మైదానంలో జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా కార్యదర్శి స్టెల్లా, పోలెబోయిన అనిల్‌కుమార్, ఆదినారాయణ, వీరన్న, దశమిబాబు పాల్గొన్నారు.



## పట్టపగలు చోరీ

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* పాల్వంచ పట్టణం రాంనగర్ అంజనేయస్వామి గుడి పక్కన ఉన్న వీధిలో శనివారం పట్టపగలు చోరీ జరిగింది. ఎవరూ లేని సమయంలో సైకిల్‌ని దొంగిలించారు. పాల్వంచలోని బర్ల వెంకట్రావ్ అనే వ్యక్తి ఇంట్లో ఆయన కుమారుడు సైకిల్ చోరీ జరిగింది. దీని విలువ రూ.8 వేలు ఉంటుందని, పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* పాత పాల్వంచలోని మొర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం సీతారాంపట్నంలో పాల్వంచ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను పాల్వంచ తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. పాల్వంచ పట్టణంలో అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ హెచ్చరించారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఇనుగుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త* మండల కేంద్రానికి చెందిన విజ్ఞాన్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు నోముల నాగేశ్వరరావు ఇటీవల స్వర్గస్తుడు కావడంతో,1984..85 విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్న నాటి స్నేహితులు మృతుడైన స్నేహితుని కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్,గ్రామ సర్పంచ్ రాంమూర్తి,ఎంపిటిసి తమ్మడపల్లి రజిని కుమార్,వార్డు సభ్యులు పరిపాటి రవీందర్ రెడ్డి,నోముల ప్రసాదు,నాల్లం ప్రకాష్‌తోపాటు బంధువులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలి

**టీకాల విషయంలో అపోహలు వద్దు**

**వైద్యులు మధు**



*పినపాక, డిసెంబర్ 16, ప్రభాతవార్త* పిల్లలకు వైద్యులు సూచించిన వ్యాధి నిరోధక టీకాలు తల్లిదండ్రులు తప్పని సరిగా వేయించాలని ప్రభుత్వ వైద్యులు మధు, పోట్లపల్లి గ్రామ సర్పంచ్ కళ్యాణి సూచించారు. ప్రతినెలలో మూడో శనివారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన చిన్నపిల్లల టీకాల క్యాంపును సర్పంచ్ కళ్యాణి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులలో వ్యాధి నిరోధక టీకాల గురించి అర్థం లేని అపోహలు, భయాలు ఉండకూడదన్నారు. అపోహలు విడనాడి వైద్యులు సలహా మేరకు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించినట్లయితే వారి భవిష్యతు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఒక్కరూ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం అందించే ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు మాట్లాడుతూ శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలన్నారు. చిన్నపాటి అనారోగ్యాలు పౌష్టికాహార లోపాలు ఉన్నప్పటికి టీకా వేయవచ్చని ఆయన అన్నారు. టీకా విషయంలో వేయ వలసిన మోతాదులో వేయాలన్నారు. పిల్లలకు ఏఏ టీకాలను ఏఏ వయసులో వేయాలో పూర్తి వివరాలు కలిగిన సమాచారం ఉంటుందని, అని ఆయా పద్ధతి ప్రకారంగా తప్పని సరిగా టీకాలు వేయించాలన్నారు. గ్రామ పంచాయతీలో ఆరోగ్య శిబిరాల ఏర్పాటు, పిల్లలకు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వివరించడంలో సర్పంచ్ కళ్యాణి సహకారం మరువలేనిదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

# పైపైకి పెరిగిన పశువుల మేత

ప్రభాతవార్త పలకరించగా ఒక్కో రైతు ఒక్కో విధంగా ఈ ఏడాది నష్టపోయిన పంటలపై తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు.

## - వంద రూపాయలకు చేరిన వరిగడ్డి కట్ట



*చండ్రుగొండ, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* గత వారం రోజుల క్రితం వచ్చిన తుఫాన్‌కు మండలంలోని రైతులు కుదేలయ్యారు. ఒక్కరోజు రాత్రి కురిసిన వర్షానికి తెల్లవారే సరికల్లా అన్నదాతలు తలరాతలు తారుమారు అయ్యాయి. ఉదయాన్నే తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి చూడగా మిర్చి నేలకు వరుగగా వరి పూర్తిగా నేలమట్టం అవడంతో తీవ్రంగా నష్టపోవడంతో పాటు చివరికి పశువులకు సైతం వరిగడ్డి కరువైంది. తుఫాన్ కారణంగా గడిచిన పోయినా సరే కనీసం వడ్డయిన కోసేందుకు వరి కోత మిషన్ల కోసం రైతులు పరుగులు తీశారు. మిషన్ యజమానులు గంటకు మూడు వేల నుంచి రూ.3500 వరకు అమాంతం రేట్లు పెంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. పశువుల మేత కోసం చూస్తే వడ్లు పోతున్నాయని గడ్డిని వదిలేసి ధాన్యం కోసం కోత కోయడంతో పశువుల మేత కరువైంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు చర్ల, వెంకటాపురం, వాజేడు ఆ చుట్టు పక్కల నుంచి పాత వరిగడ్డిని లారీల ద్వారా మండలంలోని పలు గ్రామాల్లో ఒక్కో కట్టకు వంద నుంచి రూ.120 వరకు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం పశువుల మేత దొరకకపోవడంతో పాత గడ్డిని సైతం రైతులు పోటీపడి మరి తమ పశువుల కోసం కొనుగోలు చేస్తున్నారు. మండలంలోని పలువురు రైతులను మనుషులకు తినేందుకు మార్కెట్‌లో రైస్ అందుబాటులో ఉంటాయి కానీ పశువులకు అప్పటికప్పుడు కావాలంటే మేత దొరకదని, కాబట్టి వంద అయినా 120 అయినా పెట్టి కొనడం తప్పడం లేదంటూ తెలిపారు. వాస్తవానికి గతంలో ఈ కట్ట రూ.50 కూడా రేటు లేదంటూ చెప్పుకొస్తున్నారు.




## మహాలక్ష్మీ పథకంపై మహిళలకు అవగాహన

*జూలూరుపాడు, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలందరికీ ఉచిత బస్ సర్వీస్ కల్పిస్తోందిన జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగా శనివారం జూలూరుపాడు ప్రధాన సెంటర్‌లో కళాజాత బృందాల ద్వారా ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. పాటల రూపంలో కళాకారులు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి బాలు, నందు, ముసా, నరేందర్, స్నేహ, కొసరలు పాల్గొన్నారు.

## నేడు వెటరన్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సమావేశం

*కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* వెటరన్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్నట్లు పిల్లా అధ్యక్షుడు బత్తుల కృష్ణయ్య తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలి గ్రౌండ్‌లో డిసెంబర్ 30, 31 తేదీల్లో జరిగే రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి జట్టు ఎంపికలను ఆదివారం నిర్వహించడం జరుగుతుందని, అర్హత, ఆసక్తి ఉన్న వారు హాజరుకావాలని కోరారు.

## అఖిలపక్ష నాయకులతో తహసీల్దార్ సమావేశం

*పాల్వంచ, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు, ఓటరు జాబితా ముసాయిదా, మార్పులు చేర్పులపై తహసీల్దార్ అఖిలపక్షం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు మాట్లాడుతూ... ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని, ఓట్లమార్పులు, చేర్పులపై స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని అన్నారు. కొండం వెంకన్న గౌడ్, కట్టా సోమయ్య, కొమరాజు విజయ్, పాబోలు నాగేశ్వరరావు, ఓలపల్లి రాంబాబు, ఇమ్మాన్యూల్, సీపీఐ నుంచి అడుసుమిల్లి సాయిబాబా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణ, టీడీపీ నుంచి కళ్యాణం లక్ష్మీపతి, దొడ్డా రవిలు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

*పాల్వంచ, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని బాపూజీనగర్‌లో ఉన్న యేసు కరుణా సువార్త మందిరం ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న ఏడుగురు అనాథ బాలికలకు దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. అదే విధంగా ఎవరులేని ఐదుగురు విద్యార్థినులను వారు దత్తత తీసుకొని ప్రతీ నెలా వారికి కావాల్సిన పుస్తకాలు, నిత్యావసరాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫిలిప్‌బాబు, కేజీబీవీ ఇంచార్జి తులసీ, పాస్టర్ సురేష్, ప్రభుదాస్‌లు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేయగా బైక్‌పై తరలిస్తున్న తొమ్మిది కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు, కొత్తగూడెం స్టేషన్ సీఐ జయశ్రీలు తెలిపారు. గంజాయి రవాణా సమాచారం మేరకు ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బజాజ్ పల్సర్ బండిపై ఇద్దరు అనుమానాస్పదంగా వస్తుంగా వారిని నిలువరించి తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది. గంజాయి, వాహనంతో పాటు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు గౌతమ్, అశోక్, సిబ్బంది హబీబ్ పాషా, రామకృష్ణ గౌడ్, వెంకటనారాయణ, గురవయ్యలు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఆధ్వర్యంలో పోటీలు

*కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ 23వ వార్షికోత్సవం సందర్భంగా డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం బ్రాంచి మేనేజర్ జక్కుల సతీష్ తెలిపారు. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ యొక్క 23వ వార్షికోత్సవ వేడుకలు డిసెంబర్ నెల మొత్తం జరుగుతాయని అన్నారు. అందులో భాగంగానే పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 966261100 నంబర్‌తో ఈ నెల 25వ తేదీ వరకు సంప్రదించాలని తెలిపారు.

## గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:* కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2023-24 విద్యా సంవత్సరానికి రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అతిథి అధ్యాపకుల పోస్టును భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హవీలా ఒక ప్రకటనలో తెలిపారు. అర్థశాస్త్రంలో ఒక పోస్టు కాళీగా ఉందని, పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలని, ఎస్సీ,ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని సూచించారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, అర్హులైన, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని కోరారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీలకు కేటాయించాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని ఎస్టీలకు కేటాయించాలని, కంచర్ల చంద్రశేఖర్‌రావు నియామకం రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం జనాభా ప్రాతిపదికన జెడ్పీ చైర్మన్ పదవి ఎస్టీలకు రిజర్వు చేయబడిందని, ఇంతకాలం జెడ్పీ చైర్మన్‌గా ఉన్న కోరం కనకయ్య ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, ఏజెన్సీ ఏరియాలోని ఎస్టీలకు రిజర్వు చేసిన చైర్మన్ పదవిని జనరల్ అభ్యర్థికి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు.

## బీఎల్‌వోలకు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఎల్‌వో విధులు నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బీఎల్‌వో డ్యూటీ చేసిన వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు. భూక్యా శ్రీనివాస్, రూప, నందిని, దేవి, భవాని, హేమ, రాజేశ్వరి, బానోత్ శ్రీను పాల్గొన్నారు.

## బలగం శ్రీధర్‌కు పితృ వియోగం

*చుంచుపల్లి, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*



మండలంలోని విద్యానగర్ పంచాయతీ 12వ వార్డు మెంబర్ బలగం శ్రీధర్ తండ్రి బలగం శ్రీరాములు (70) శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టీపీసీసీ మెంబర్ జేబీ శౌరి, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్, సీపీఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి ప్రకటించారు. వీరితో పాటు కనుకుంట్ల శ్రీనివాస్, మండలి శ్రీనివాస్, కొప్పెరి నవతన్, తుంపిరి శివ, రామస్వామి, బలగం శ్రీరాములు ఉన్నారు.

# స్వేచ్ఛగా వాయువులు పీల్చేలా స్వేచ్ఛ తెలంగాణ కావాలి

**- శాసనసభ సమావేశాలు ఆరోగ్యవంతమైన, నిర్మాణ పద్ధతిలో జరగాలి**

**- శాసనసభలో ప్రసంగించిన ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, డిసెంబర్ 16 – ప్రభాతవార్త:** కొత్త ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే... ఇంకా ఏమీ అమలుకాకముందే ప్రజల్లో ఆనంద భావన కనిపిస్తోందని, వారు పంజరం నుంచి బయటపడినట్లుగా భావిస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బంగారం, హంసతూలికల పాన్పులను ఏర్పాటు చేసినరప్పటికీ ప్రజలు మాత్రం స్వేచ్ఛనే కోరుకుంటున్నారన్నారరు. శాసనసభ సమావేశాలు ఆరోగ్యవంతమైన, నిర్మాణ పద్ధతిలో జరగాలని, ఎంతో పవిత్రమైన సభలో మార్షల్స్ అవసరాలు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తలసరి ఆదాయంతో పాటు అనేక ర్యాంకింగ్ నంబర్ వన్ ఉన్న సౌభాగ్య తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెలా ఎందుకు వేతనాలు ఇవ్వలేక పోయారని బీఆర్ఎస్‌ను నిలదీశారు. బీఆర్ఎస్ కొన్ని మంచి పనులు చేసినప్పటికీ కొన్ని తప్పుల వల్లనే అధికారాన్ని కోల్పోయిందని, అటువంటి తప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని సూచించారు.

గవర్నర్ ప్రసంగం ధన్యవాదా తీర్మానంపైన శాసనసభలో శనివారం జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. స్వేచ్ఛగా వాయులు పీల్చేలా స్వేచ్ఛ తెలంగాణ కావాలని, మాట్లాడే స్వేచ్ఛను కల్పించాలన్నారు. మనం ఎక్కడో కూర్చొని ప్రజలు ఒక చోట ఉన్నారని, అటువంటి పాలనలో మార్పు వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన పది రోజుల శాసనసభ సమావేశాలు క్వాలిటీ చర్చ కాదని, బడ్జెట్, బడ్జెట్ పద్దులపైన ఒకే రోజులో చర్చను పూర్తి చేశారని, గత ప్రభుత్వం తరహా కాకుండా నిబంధనల ప్రకారం, పాత సంప్రదాయాలను కొనసాగిస్తూ సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వానికి విల్ పవర్, ప్లానింగ్, చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు సాధ్యమేనని అన్నారు. గత వైఎస్ ఇచ్చిన అనేక వాగ్ధానాలు చేశారనరి, అప్పుడు కూడా ఇలాగే అన్నారని, ఆయన చివరకు అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను పరిరక్షించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆశ, అంగన్‌వాడీ, హమాలీలు, ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని, నిరుద్యోగ నోటిఫికేషన్ నేపద్యంలో కొత్తగా అర్హులైన వారికి కూడా అవకాశం కల్పించాలని కోరారు. హమాలీలు అసంఘటిత రంగాలకు చెందిన కారఇ్మకులకు కూడా పెన్షన్ ఇచ్చే పద్ధతదిని ఇచ్చేందుకు ఆలోచించాలన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పెన్షన్, కొత్త రేషన్ కార్డులను ప్రారంభించాలని, కౌలు రైతులను పరిగణలోకి తీసుకొని రైతు స్కీములను అమలు చేయాలని, ప్రతీ జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు.



## అటవీశాఖ మంత్రిని కలిసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

**అశ్వాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.**

రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖను శనివారం అటవీశాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో కలసి వారి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేండ్ల తరబడి డిపార్ట్‌మెంట్‌లో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు అకారణంగా తమను విధుల నుండి తొలగించడంతో మా కుటుంబాలు వీధిన పడ్డాయని, గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు ప్రయత్నించిన్పటికి తమ సమస్యలను పట్టించుకున్న నాథుడే కరువయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వ హమాంలో తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎండి మునీర్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లక్ష్మీనారాయణ రాష్ట్ర కోశాధికారి బొడ్డు శ్రీనివాస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఈసం శ్రీనివాస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పురేటి సతీష్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వంశీనాయక్ బెల్లంపల్లి అధ్యక్షుడు దుర్గం రాజారాం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్ వున్నారు.

## కొత్త బావులతోనే సింగరేణి భవిష్యత్తు

**-పోరాటాలతోనే అనేక హక్కులు సాధించాం**

**-మణుగూరు ఏరియా జనరల్ బాడీ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16 :**



సింగరేణి భవిష్యత్తు కొత్త బొగ్గు బావులతోనే ఉందని కేంద్ర ప్రభుత్వం హోల్ సేల్‌గా ప్రైవేటుకు కేటాయిస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైల్‌గా ప్రైవేటీకరించిందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల పక్షాన పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నామని అన్నారు. సింగరేణి కార్మికులకు రావాల్సిన ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు క్యాడర్ స్కీం సమస్యలు పరిష్కారం కాకుండానే పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు పరిష్కారం కాని అన్ని సమస్యలు ఏఐటీయూసీ పరిష్కరిస్తుందని ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మిర్యాల రంగయ్య, కె.రాజ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్యచారి, బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, రాంనర్సయ్య, మేకల ఈశ్వర్, పుల్లారావు, ఆవుల నాగరాజు, సుభానీ, శ్రీనివాసరావు, గంగాధర్‌రావు పాల్గొన్నారు.



## నేడు భద్రాచలంలో మంత్రి తుమ్మల పర్యటన

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించనున్నారు. శనివారం రాత్రి బూర్గంపహాడ్ మండలం సారపాక గెస్ట్‌హౌస్‌కు చేరుకుని అక్కడ నుండి ఆదివారం ఉదయం ఐటీసీ గెస్ట్ హౌస్ నుండి 8.30 గంటలకు భద్రాచలం వద్ద రెండవ వంతెన నిర్మాణ పనులను పరిశీలించనున్నారు. అనంతరం 9.40కు పట్టణంలోని ఒక ప్రైవేటు ప్రోగ్రాంలో పాల్గొననున్నారు. 10.30 గంటలకు రోడ్డు మార్గాన భద్రాచలం నుండి హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం చేయనున్నారు.

## తాలిపేరు కింద కొత్తగా పంటలు సాగు చేయవద్దు

**-ఆయకట్టు రైతుల సమావేశంలో కార్యనిర్వహక ఇంజనీర్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తాలిపేరు ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ జోన్ 2 ఆయకట్టు కింద కొత్తగా రైతులు ఎవ్వరూ పంటలు సాగు చేయవద్దని ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 5 కార్యనిర్వహక ఇంజనీర్ హెచ్.వీ.రాంప్రసాద్ రైతులకు సూచించారు. చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామం వద్ద రైతు వేదికలో దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన తాలిపేరు ఆయకట్టు రైతులతో శనివారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం లెక్క కట్టి ప్రస్తుత పరిస్థితిలో గతంలో వేసి ఉన్న ఆరు తడి పంటలకు మాత్రమే నీటిని దమాషా పద్ధతిలో విడుదల చేయడానికి అవకాశం ఉందని, రైతులు కొత్తగా పంట సాగు చేయవద్దని అధికారులు రైతులకు తెలిపారు. గత వర్షాకాలంలో ఎడమ ప్రధాన కాలువ 13.090,15.035, 16.020 కిలోమీటర్ల వద్ద పాడైన అండర్ డెన్నళ్ళకు మరమ్మత్తులు చేయాలని అదికారులను రైతులు కోరారు. కాలువ మరమ్మత్తులు, నీటి సౌలభ్యత దృష్టిలో ఉంచుకుని 2023 -2024కు గాను రెండవ జోన్‌కు నీటిని నిలుపుదల చేసి మరలా 2024 -2025 సంవత్సరానికి గాను రెండవ పంటకు, రెండవ జోన్‌కు నీటిని అందించే విధంగా ఇరిగేషన్ అధికారులు, రైతుల సమక్షంలో తీర్మానించారు. ప్రస్తుతం ఉన్న నీటిని జనవరి చివరి వరకు దో ఫసలి పంటలు, మిర్చి, పత్తికు సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహక ఇంజనీర్ జే.తిరుపతి, చర్ల, దుమ్ముగూడెం మండల వ్యవసాయ అధికారులు పీ.శివరాంప్రసాద్, నవీన్, ఏఈలు జీ.రాజుసుహార్, డీ.ఉపేందర్, ఎల్.శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు కే.సమ్మయ్య, పర్ణశాల, దేవరపల్లి సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి చేయూత

**ఖమ్మం, ప్రభాతవార్త**



ఖమ్మం నగరంలో ఇంటర్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని వేదగిరి జూహిత మురారి కళాశాల ఫీజు చెల్లింపులో పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత అందించింది. నగరంలో ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న వేదగిరి జూహితకు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల కళాశాల ఫీజు చెల్లింపు భారంగా తయారైంది. దీంతో కుటుంబ సభ్యులు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించి చేయూతనివ్వాలని అభ్యర్థించారు. శనివారం జూహిత కళాశాల ఫీజు రూ.12వేల రూపాయల చెక్కును విద్యార్థిని జూహితకు ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య కళాశాలలో అందించారు. దీంతో ఒక ప్రతిభావంతురాలైన పేద విద్యార్థిని చదువుకు మార్గం ఏర్పడింది.

# టీజేఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాంకు ఘన సన్మానం

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి శక్తివంతం లేకుండా ఒక ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండ రాంను ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, ఖమ్మం జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకలు, వీఆర్వోల అసోసియేషన్, లారీ ఓనర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. ఏ లక్ష్యం కోసం అయితే కుటుంబ పాలన అంతమందించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నాము అదే వెలుగులో కాంగ్రెస్ పాలన కూడా ఉండాలని అలా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా నడిచినట్లయితే బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గత్తే ఎవరికైనా పడుతుంది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాసరావు, ధర్మాజీన్, గోపగాని శంకర్‌రావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ వి.బాబు, జిల్లా నాయకులు జంగిపల్లి రవి, ఎస్కే.సర్దార్, లోడికి సత్యనారాయణ, ఆంజనేయులు, ఎల్.నరసింహారావు, ఎం.వినోద్, రాగం పాపారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

హైదరాబాద్ తన ఛాంబర్‌లో వేద పండితుల మంత్రోచ్ఛనాలు, ఆశీర్వాదాల మధ్య మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి శాఖల బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే.మార్బల్స్ అధినేత, మార్బల్స్ అసిసోసియేషన్ అధ్యక్షులు ఎస్కే.కాసిం వారితో పాటు బస్వ పున్నయ్య, ఉత్తమ రైతు నాగిరెడ్డి తదితరులు మార్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## నరసింహా అవతారంలో ఉన్న రాముడికి నృసింహాసేవా సమితి నీరాజనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలం ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరుగుతున్న అధ్యయనోత్సవాలలో భాగంగా దశావతారాలు అలంకరణలో రామచంద్ర మూర్తిని అలంకరణ చేసి ఉత్సవాల జరపడం ఆనవాయితీ. అందులో భాగంగానే శనివారం 4వ రోజున నృసింహ అవతారం సందర్భంగా శ్రీ అహోబిల మఠం ప్రధాన అర్చకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో 108 మందితో కోలాట, డప్పు నృత్యాలతో స్వామివారికి లాంచనాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. గత కొంతకాలంగా వైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాలలో భాగంగా రాములోరికి దశావతార అలంకరణ రోజుకో అవతారంగా రామచంద్ర మూర్తిని అలంకరణ చేస్తారని, రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న రామచంద్ర మూర్తి 4వ రోజు నృసింహా అవతారంలో రామచంద్ర మూర్తి భక్తులకు కనువిందు చేస్తున్నాడని, ఈ నృసింహ అవతారం రోజున లాంచనాలను అందజేయడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైధిక బృందం, నృసింహ భక్త కుటుంబ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నో ఆర్థిక సమస్యలు అధిగమించి పీహెచ్డీ



**-తెలంగాణ గవర్నమెంట్ నుంచి పట్టా అందుకున్న యువతి**

**-పట్టుదలతో శ్రమిస్తే పట్టాలు అందుకోవచ్చని నిరూపించిన ఘనత**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

పేదరికంతో జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నది. చిన్నతంలోనే తల్లిని కోల్పోయింది. పెద్దాయక తండ్రిని కూడా కోల్పోయింది. దిక్కు తోచని స్థితిలో రెండు పూటల తిండి దొరకడమే కష్టం. అలాంటి పరిస్థితుల్లో ఉన్నత చదువులు చదవాలని కలలు కన్నది. తన లక్ష్యం కోసం నిరంతరం శ్రమించింది. ఆర్థిక పరిస్థితులను లెక్క చేయకుండా కఠోర దీక్షతో ప్రయత్నాలు కొనసాగించింది. ఫలితంగా ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇంగ్లీష్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా పొందింది. ఆ వ్యక్తి ఎవరు, వివరాలలోకి వెళితే .... బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన టువంటి కొండ్లే నర్సింహారావు, వజ్రమ్మల పెద్ద కూతురు కొండ్లే సుమలత. ఈమె ఎస్ఎస్‌సీని సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాల, ఇంటర్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీను ప్రభుత్వ డిగ్రీ భద్రాచలం కళాశాల, పీజీను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హైద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో కొనసాగించింది. అదేవిధంగా బీ.ఈడీను కేఎల్ఆర్ కళాశాల ఆఫ్ ఎద్యుకేషన్, పాల్వంచలో కొనసాగించి పీహెచ్‌డీని ఉస్మానియా యూనివర్సిటీలో పొందింది.

పనిచేసి గాని కుటుంబం గడవని పరిస్థితుల నుండి ఓ యువతి చదువుని నిజమైన సంపదగా భావించి ఫీజులు కట్టి చదువుకోవడం అసాధ్యం. అలాంటి పరిస్థితుల్లో ఈమె వెళ్ళే దారిలో ఎన్నో సమస్యలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పట్టు దలతో చదివింది. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించింది. ఆమె సంకల్పంతో ఓయూ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా పొం దింది. ఈమెను యావత్ యువత ఆద ర్శంగా తీసుకోవాలని ప్రముఖులు, విద్యా వంతులు యువతకు సూచిస్తున్నారు. సుమలతను ఈ సందర్భంగా అభినందించారు.

## సెమీ క్రిస్మస్ సందర్భంగా గ్రేస్ ఆఫ్ క్రైస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:




సెమీ క్రిస్మస్ సందర్భంగా శ్రీనగర్ కాలనీ 13వ లైన్‌లో ఉన్న గ్రేస్ ఆఫ్ క్రైస్ట్ చర్చ్ తరపున సంఘస్తులు అందరూ కలిసి క్రిస్మస్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఇందులో సంఘ కాపరి పాస్టర్ ఆనంద్, పాస్టరమ్మ ప్రసన్న, సంఘస్తులు మల్లయ్య, మోసెస్, మురళి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని యేసు ప్రభువు జన్మదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్స్ పంచి క్రిస్మస్ అందాన్ని అందరికి తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. క్రీస్తు యొక్క పుట్టక గురించి తెలియజేస్తూ యేసుక్రీస్తు లోక పాపముల నుంచి మనుషులను విడిపించడానికి వచ్చిన రక్షకుడని, వీధులలోని జనములందరికీ సువార్త ప్రకటించారు. చిన్న పిల్లల నృత్యాలు, క్రొవ్వొత్తుల ర్యాలీ అందరినీ ఆకర్శించాయి. అనంతరం నిరుపేద వంటరి మహిళలకు నూతన వస్త్రాలు బహుకరించి దేవుని ప్రేమను చాటారు. ఈ ర్యాలీని శ్రీనగర్ కాలనీ నుండి ప్రారంభించి రోటరీ నగర్, మమతా హాస్పిటల్ రోడ్, లాకారం సర్కిల్, గొల్లగూడెం రోడ్ మీదుగా సుమారు 300 మంది విశ్వాసులతో కొనసాగించారు.




# కారుణ్యంతో దోచుకున్నారు

**-సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు పోరాటం**

**-ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16 :



కొత్త బావులు తీసి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన టీబీజీకేఎస్ కార్మికులను మోసం చేసిందని కేవలం పైరవీలకు మాత్రమే పరిమితమై మెడికల్ అన్‌ఫిట్ కారుణ్యం పేరుతో కార్మికులను దోచుకున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారమయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పీకేఓసీ-2, మణుగూరు ఓసీ, కేసీహెచ్‌పీ నందు జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి అయిపోయినప్పటికీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మేనేజ్‌మెంట్, బీఆర్ఎస్ ప్రభుత్వం అండతో 6 ఏళ్లు అధికారంలో కొనసాగిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయూసీ కోర్టుకు వెళ్లి పోరాడితేనే ఈ ఎన్నికలు వచ్చాయని అన్నారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల పరిరక్షణకు ఏఐటీయూసీ అహర్నిశలు పోరాడుతుందన్నారు. ఈ నెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో నక్షత్ర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మణుగూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, కొరిమి రాజ్‌కుమార్, వై.రాంగోపాల్, రాంనర్సయ్య, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, పుల్లారావు, శ్రీనివాసరావు, సురేందర్, గంగాధర్‌రావు, సుభానీ, రవికుమార్, సాయిప్రకాష్, సందీప్ కుమార్, వెంకటేశ్వర్లు, యోహాన్ పాల్గొన్నారు.

## ప్రజల బాగోగులు చూస్తాం

**-ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం**

**-పినపాక నియోజకవర్గ బీజేపీ నాయకులు పొడియం బాలరాజు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16 :



ప్రజల బాగోగులు చూస్తామని ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని పినపాక నియోజకవర్గ బీజేపీ నాయకులు పొడియం బాలరాజు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా చూస్తామని వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ భూములు, అమాయక గిరిజన భూములు రక్షించేందుకు కృషి చేస్తామని భూములు కబ్జా చేసిన వారికి శిక్ష పడేలా కృషి చేస్తామన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు, లింగంపల్లి రమేష్, మధుసూదన్, సాంబవరావు, నారాయణమూర్తిలు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల సూటబుల్ జాబ్ అగ్రిమెంటు అమలు అయ్యేలా చూడాలి

**-ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులకు ఏరియా ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16 :



సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓపెన్ కాస్టు గనుల్లో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్‌కు సంబంధించిన అగ్రిమెంటు అమలు అయ్యేలా చూడాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు శనివారం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్ పాషా, అయోధ్య, రాంనర్సయ్య, కోడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విశ్వబ్రాహ్మణుల వనభోజనోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16 :



నేడు మణుగూరు మండల తోగ్గూడెం సమ్మక్క సారలమ్మ గుడి సమీపంలో విశ్వ బ్రాహ్మణుల కుల సంఘం వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ కుల సంఘం నాయకులు ఏఎం చారి, శంకరాచార్యులు శనివారం తెలిపారు. ఈ వనభోజన మహోత్సవం కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సోదరులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నరినసంహాచారి, విరభద్రం, రంగాచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల అగ్రిమెంట్ అమలు చేయించాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 16 :



సింగరేణి సంస్థలోని వివిధ గనుల్లో పని చేసే ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ అగ్రిమెంట్‌ను అమలు చేయించాలని కోరుతూ ఏరియా ఆపరేటర్లు శనివారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, అశోక్, శంకర్, బాబులాల్, ఆపరేటర్లు నాసర్ పాషా, కుమారస్వామి, మేకల ఈశ్వర్, జానకీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక

అశ్వాపురం,డిసెంబర్16,ప్రభాతవార్త.

ఈ నెల 5న కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17విభాగం హాకీ క్రీడాపోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని గొందిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎం రాము ఎస్ ప్రణయ్‌కుమార్ మోహన్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి లావుడ్యా భద్రు తెలిపారు. వనపర్తి జిల్లాలో 17నుండి 19వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి హాకీ క్రీడా పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోడిగ రామారావు భద్రాచలం ఎటిడిఓ నర్సింహారావు సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి జి కిషన్ ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడు సీతారాములు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.



## నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ

పినపాక, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను ఎంపిడిఓ చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఉప్పాక, తొగ్గూడెం, సీతారాంపురం గ్రామ పంచాయతీలో నర్సరీలో సిబ్బంది నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మొక్కలు నాటడం, నర్సరీని మార్చడం గ్రేడింగ్ చేయడం కోసం కొత్త పని స్థలాన్ని గుర్తించి మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. నర్సరీలో పెంచిన మొక్కలను రోడ్లకు ఇరువైపులా నాటాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆది నారాయణ, అరుణ శ్రీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో రికార్డులో నమోదు తప్పని సరి

**డిఎల్‌పిఓ పవన్**

పినపాక, డిసెంబర్ 16, ప్రభాతవార్త



పంచాయతీలో కార్యదర్శులు రికార్డులు నమోదు తప్పని సరిగా చేయాలని డిఎల్‌పిఓ పవన్ ఆదేశించారు. మండలంలో శనివారం పర్యటించిన ఆయన ఉప్పాక, ఎల్చిరెడ్డిపల్లి, సీతంపేట, పినపాక, తోగ్గూడెం గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీలో పలు రికార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. కార్యదర్శులు గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా నిధుల వినియోగం సంబంధించి రికార్డును తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. గ్రామ సభలలో సభ్యుల ఆమోదంతో చేసిన తీర్మానాలను రికార్డు రూపంలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాడు ఎట్లుండె కారు..నేడు ఎట్లైంది కారు..!

**-దళపతి లేని సైన్యంలా బీఆర్ఎస్**
**-సార్వత్రిక ఎన్నికల్లో ఓటమితో పత్తాలేని అధినాయకత్వం**
**-సింగరేణి ఎన్నికల ప్రచారంలో కానరాని ముఖ్యనేతలు**
**-అయోమయంలో పార్టీ క్యాడర్..పక్కచూపు చూస్తున్న నాయకులు**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
నాడు ఎట్లుండె తెలంగాణ..నేడు ఎట్లైంది తెలంగాణ అంటూ సార్వత్రిక ఎన్నికల్లో సోషల్ మీడియా వేదికగా హల్‌చల్ చేసిన బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓటమితో ఒక్కసారిగా కుదేలైందనే చెప్పొచ్చు..ఎన్నికల సమయంలో పదుల సంఖ్యలో దళపతులు ప్రచారంలో హోరెత్తించిన నేపథ్యంలో ఎన్నికల అనంతరం చూద్దామన్నా కండువాలు కప్పుకునే నాదుడే కరువయ్యారని చెప్పొచ్చు. ఎన్నికల సమయంలో నియోజకవర్గానికి బాస్‌గా ఉన్న ఎమ్మెల్యే ఓటమితో నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని భరోసాను కల్పించే ప్రయత్నం చేసినా ఆ తర్వాత కనీసం వారి దర్శనం లేకపోవడంతో గులాభీ సైన్యం పార్టీ పరిస్థితిపై అంతర్మధనంలో పడిందనే చెప్పొచ్చు. ఎన్నికలన్నాక గెలుపోటములు సహజం గెలిస్తే బాస్‌గా వ్యవహరించడం ఓడితే పత్తాకు లేకుండా పోవడమనేది సరైంది కాదనేది అందులో రాజకీయాల్లో అసలు పట్టించుకోవద్దనేది తెలిసిన విషయమే. ఇల్లెందు బీఆర్ఎస్ పరిస్థితి మాత్రం పెద్దదిక్కులేని కుటుంబంలా తయారైందనే చెప్పొచ్చు. మొన్నటి వరకు గులాభీ కండువాలు కప్పుకొని రొమ్ముచూపించుకుంటూ తిరిగిన నాయకులందరూ అజ్ఞాతంలోకి వెళ్లడంతో నేడు ఆ పార్టీ శ్రేణులను ముందుంచి నడిపించే నాయకులు కరువయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన గులాభీ సైన్యానికి నేడు భరోసా కల్పించే నాయకులు లేకపోవడంతో ఆ పార్టీ దుస్తుతి డ్రైవర్‌లేని కారులా తయారైందని ఆ పార్టీ నాయకులే పేర్కొంటుండటం గమనార్హం. ఇదిలా ఉంటే బీఆర్ఎస్‌లో కీలక భూమిక పోశించిన నాయకులందరూ పక్కదారులు వెతుక్కుంటున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఐతే హస్తం పార్టీ నేతలు మాత్రం ఇప్పుడే పార్టీలోకి ఎవ్వరినీ స్వాగతించే పరిస్థితులు లేవనే సంకేతాలను ఇస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఉన్నపార్టీలో మనుగడ లేక కొత్త పార్టీలోకి ఆరంగేట్రం చేయలేక ఏం చేయాలోననే ఆలోచనలో పడ్డారనే మాటలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా బీఆర్ఎస్‌కు పెద్దదిక్కుగా ఎవరో ఒకరు బాధ్యతలు తీసుకొని ముందుకు రాకుంటే పార్టీ అస్తిత్వమే ప్రశ్నార్ధకంగా మారే అవకాశం లేకపోలేదనే మాటలు వినబడుతున్నాయి.

***సింగరేణి ఎన్నికల్లో ప్రచారానికి నేతల కరువు..***

ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు దళాధిపతి లేని పరిస్తితి కొట్టొచ్చినట్లు కనబడుతుందనే చెప్పొచ్చు. ఈ నెల 27వ తేదీన సింగరేణిలో ఎన్నికలు ఉన్నందున ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ గనులపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐఎన్‌టీయూసీ ఇప్పటికే ఎమ్మెల్యేలతో పాటు ముఖ్యనేతలందరూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అంతేకాదు తెబొగకాసం నేతలంగా ఇప్పటికే కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ గూటికి చేరుతుండటం చెప్పొకోదగ్గ విషయం. ఇక తెబొగకాసం విషయానికి వస్తే నియోజకవర్గంలో కేవలం ఆ ఇద్దరు నేతలు మాత్రమే ప్రచారం నిర్వహిస్తూ ఉనికిని కాపాడుకునే పరిస్తితిలో ఉన్నట్లు కార్మితకులే వాపోతున్నారు.

# సమస్యలను గుర్తించి సత్వరపరిష్కారం: ఛైర్మెన్

**-వార్డుల్లో నెలకొన్న సమస్యలపై వార్డ్ ఆఫీసర్లతో సర్వే**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు పురపాలకంలోని 24వార్డుల్లో నెలకొని ఉన్న సమస్యలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డుల వారీగా ప్రత్యేక వార్డ్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 24వార్డుల్లో వీధిలైట్ల పరిస్థితి, పారిశుద్ద్య పనులు, నెలకొని ఉన్న సమస్యలపై



క్షేత్ర స్థాయిలో వార్డు ఆఫీసర్ల బృందం పర్యటించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. నివేదిక ఆధారంగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకుని వాటిని పరిష్కరించాలని తెలిపారు. పురపాలకం పరిధిలోని వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. వార్డులో పారిశుద్ద్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని, పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలని, మరమ్మత్తులకు గురైన వీధిలైట్లను వెంటనే రీప్లేస్ చేయాలని సూచించారు. స్వచ్ఛ పురపాలకమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్డులను పర్యవేక్షించిన ప్రత్యేక ఆపీసర్లు సాయంత్రం వరకు రిపోర్టును అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ఐ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ, ఇంఛార్జీ ఇన్స్‌పెక్టర్ సీహెచ్ శ్రీను, మిషన్ భగీరథ డీపీఎం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సింగరేణి కార్మికుల పక్షపాతి

*టేకులపల్లి(ఇల్లెందు టౌన్), ప్రభాతవార్త:*
సింగరేణి కార్మికుల పక్షపాతిగా కేసీఆర్ కార్మికులకు అనేక హక్కులను కల్పించారని తెబొగకాసం ఇల్లెందు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్ అన్నారు. శనివారం కోయగూడెంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, ఎక్స్‌టర్నల్ ద్వారా సుమారు 20వేల మంది యువత సంస్థలో విధులు నిర్వహిస్తున్నారని వీరందరికీ ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సంస్థలో ఉద్యోగం చేస్తూ మొదటి ఇసారి ఓటు హక్కును వినియోగించుకునే వారందరూ తెబొగకాసంను గెలిపించి కేసీఆర్ రుణం తీర్చుకోవాలన్నారు. కార్మికుల వయోపరిమితిని పెంచడంతో



సర్వీసులో ఉన్నవారు, ఉచిత విద్యుత్తు, ఏసీ, తల్లిదండ్రులకు ఉచిత కార్పోరేట్ వైద్యం కల్పన, తెలంగాణ ఇంక్రిమెంట్ తీసుకునేవారు, పీఎంఈ మస్టర్, స్పోర్ట్ ఓడీ తీసుకున్నవారందరూ తెబొగకాసంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సింగరేణిలో కార్మికుల సంఖ్యతగ్గడానికి జాతీయ కార్మిక సంఘాలే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సింగరేణిని లాభాల బాటలో నడిపించిన ఘనత యుగపురుషుడు కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్మికులకు మెరుగైన మౌళిక వసతులను కల్పించడంతోపాటు అనేక హక్కులను సాధించిపెట్టిన తెబొగకాసంకు ఓటు వేసి గుర్తింపు సంఘంగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.అశోక్, రాజు, సత్యనారాయణ, రామకృష్ణ, గౌస్‌మియా, అజీజ్, బూక్యా నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## .నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

***ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:*** నేడు ఇల్లెందు పట్టణంతోపాటు సుదిమళ్ల, 21ఫిట్, బొజ్జాయిగూడెం, టేకులగూడెం, రొంపేడులో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్తు శాఖ శనివారం ప్రకటనలో పేర్కొంది. ఆదివారం ఇల్లెందు 33/11 సివిల్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు ఉన్నందున ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వితృత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

# ఇల్లెందు వార్త

## వెంకటేశ్వరస్వామి ఆలయ పునప్రారంభం



*గుండాల, డిసెంబరు 16 ప్రభాతవార్త :*
మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో కొన్ని సంవత్సరాలుగా నిత్యపూజలు, దూపదీప, నైవేద్యాలు లేక ఆయాలు మూసి వుండటంతో అలా ఉండటం



మంచిది కాదని పూజార్లు తెలపడంతో శనివారం ఆలయాలను పునప్రారంభించారు. వేద పండితులు ఇచ్చిన సలహాలు, సూచనల మేరకు గ్రామస్తులు సంఘటితమై హైదరాబాద్‌కు చెందిన ఎన్ఆర్ఐల సహకారంతో యాదాద్రికి చెందిన వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ఆలయాలను ప్రారంభించారు. ఆలయ పునప్రతిష్టకు సహకరించిన సిఎస్ఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సిఈవో సాయిశ్రీనివాస్, సౌమ్య దంపతులు, ఎన్ఆర్ఐ శ్రావ్య (యుఎస్ఏ), డాక్టర్ కొండ ప్రదీప్‌కుమార్‌లను వేదపండితులు ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలు అందజేసారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు వారిని పట్టుశాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, సాయిబాబు, గ్రామ దొర, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్‌లైసెన్సులకై మధ్యవర్తులను నమ్మొద్దు

**-వ్యాపారస్థులు తప్పనిరిగా ట్రేడ్‌లైసెన్సులు తీసుకోవాలి**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు పురపాలకం పరిధిలో వ్యాపార



దుఖాణాదారులందరూ ట్రేడ్ లైసెన్సులను తప్పని సరిగా తీసుకోవాలని ట్రైడ్ లైసెన్సుల విషయంలో మధ్యవర్తులను నమ్మిమోసపోవద్దని మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దుఖాణాల కొలతల ఆధారంగానే ట్రేడ్ లైసెన్సుల రుసుమును నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కొలతలు తక్కువచేసి చూపిస్తే చెల్లించాల్సిన రుసం కంటే అదనంగా 25రెట్లు పెనాల్టీ విధిస్తామని అన్నారు. ట్రేడ్ లైసెన్సుల విషయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దనని విజ్ఞప్తి చేశారు. వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్సులను తీసుకుని ఇల్లెందు పురపాలకానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పెత్తందారి రాజ్యాన్ని తరిమికొట్టింది మీరే

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త*

: ఈ రాష్ట్రానికి పట్టిన దొరలపాలన, పెత్తందారీ వ్యవస్థను తరిమికొట్టడంలో ప్రజలందరం కలిసికట్టుగా చీమల దండువలే



ఐకమత్యంతో పోరాడామని, అందుకే ప్రజా పాలన సాధ్యమైందని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ పేర్కొన్నారు.తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమసారధి,జెఏసి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ను మండల పరిదిలోని సరోజనాపురంలో అభిమానులు శనివారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి సత్యప్రసాద్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సభలో కోదండరామ్ మాట్లాడుతూ ఈ ఉన్నతమైన స్థానం,గౌరవం ప్రజలు మీరు అందిస్తేనే ఈనాడు మాకు గుర్తింపు అనేది వచ్చిందని. ప్రజలను విస్మరించినవాడు రాజకీయాలకు సరిపడరని మర్కొసారి నిరూపించారని అన్నారు. చీమలు దండుకట్టి త్రాచుపాము నైనా పారద్రోల గలదనే సామెతను గుర్తుచేశారన్నారు. ఉద్యమం చేసిన ఉద్యమకారులను కూడా లెక్క చేయకుండా అధికార మధంతో దొరల అహంకారంతో పాలన చేసిన దొరకు ప్రజలు సరైన తీర్పును ఇచ్చారని అన్నారు. ప్రజలకోసం , ప్రజా సమస్యల పరిష్కారంకోసం ఎంతటి వారినైనా ప్రశ్నించే ధైర్యం ప్రజలు తనకు అందించారన్నారు. ఆనాడు పోడుభూముల సమస్యలను పరిష్కరించమని మాజీ సిఎం ను ఎన్నిసార్లు ప్రశ్నించినా సమాధానం రాలేదని, అటవీ హక్కుల చట్టం ప్రకారం గ్రామ సభలలో ఇచ్చిన తీర్పులను గౌరవించి, గిరిజనుల ,గిరిజనేతరుల పోడు భూములకు పట్టాలివ్వమని ఉద్యమం చేయడం జరిగిందన్నారు. ఆనాడు బిజెపి, టిఆర్ఎస్ తప్ప అన్ని పార్టీలు కలిసి భద్రాచలం నుండి ఆదిలాబాద్ వరకు రాస్తారోకో చేసిన



సందర్భాలు ఉన్నాయని అప్పుడు పట్టాలు ఇస్తానని అసెంబ్లీలో తీర్మానం చేసిండు దొర అన్నారు. ప్రజలు అధికారం ఇచ్చేది ఇష్టం వచ్చినట్లు పరిపాలించమని కాదు, చట్టాల ప్రకారం పాలన చేయాలని కెసిఆర్ కు పలుమార్లు చెప్పడం జరిగిందన్నారు.ఎన్నో పోడు భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని వాటిలో హరితాహారం పేరుతో భూములను ఆక్రమించుకున్నారని విమర్శించారు. అందుకే అశ్వారావు పేట నుండి ఆదిలాబాద్ వరకు ఏ



ఒక్కచోట కూడా విజయం సాధించలేదంటే ప్రజలు ఏవిధంగా తిరుగుబాటు చేశారో అర్థం చేసుకోవాలన్నారు. రాజకీయంగా ఏ ఒక్కరినీ ఎదగనివ్వకుండా నియంతలాగా పరిపాలన చేశారని ,దానిని ప్రజలు గమనించి సమయం కోసం ఎదురు చూశారని అన్నారు. మూకుమ్మడిగా తిరస్కరించడం వల్లనే కాంగ్రెస్‌కు ఇంతటి ఘన విజయం దక్కిందన్నారు.

### ఈ సత్కారం నాది కాదు ,మీది

ఈరోజు నాకుదక్కిన సత్కారం నాదికాదని, ఇది అందరి కి చెందిన సత్కారం అన్నారు. కాంగ్రెస్ కు టిజెయస్ పార్టీ మద్దతు ఇవ్వడం మూలంగానే విజయం సాదించిందని భావించిన నా అభిమానులు చేసిన ఈ సత్కార కార్యక్రమం చాలా సంతోషకరమైనప్పటికీ ఇది అందరి విజయంగా భావిస్తున్నానన్నారు.ఇదే ఉద్యమ స్పూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కూడా కష్టపడితే డిల్లీలో కూడా ప్రజా పాలన పొందవచ్చునని అన్నారు. ఈ రాష్ట్రంలో పేదలకు అందవలసిన నిత్యవసరాలు, గృహాలు, రేషన్‌కార్డులు, ఫించన్లు, వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్ర శాఖ కార్యదర్శి మల్లెల రామనాధం, తదితరులు పాల్గొన్నారు.




## కొబ్బరితో అనేక అనుబంధ ఉత్పత్తులు

### విజ్ఞాన యాత్రతో రైతులకు ఎంతో ఉపయోగం
### మీడియాతో కొబ్బరి రైతుల సంఘం సభ్యులు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

కొబ్బరితో అనేక అనుబంధ ఉత్పత్తులు, పరిశ్రమలు నడుస్తున్నాయని మాకు విజ్ఞాన యాత్రలో అనేక విషయాలు తెలిసాయని కొబ్బరి రైతుల సంఘం సభ్యులు పేర్కొన్నారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో రైతులు మాట్లాడారు. ఎపి కొబ్బరిబోర్డు డిప్యూటి డైరెక్టర్ సారధ్యంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యలో తమిళనాడులో నిర్వహించిన విజ్ఞాన యాత్రలో పొలాచి ప్రాంతాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ కొబ్బరి తోటలు, కొబ్బరి అనుబంధ ఉత్పత్తులు, కొబ్బరి పరిశ్రమలు, పరిశోధన కేంద్రాలు సందర్శించినట్లు తెలిపారు. ప్రధానంగా కొబ్బరితోటపైనే కాకుండా అనుబంధ ఉత్పత్తులు వాటి మార్కెటింగ్‌పై నిషితంగా పరిశీలించి తెలుసుకోవడం జరిగిందన్నారు. కొబ్బరి రైతులకు సహకరించిన వారందరికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి రామ్‌మోహన్, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లా పరుగుపందెం ఛాంపియన్‌షిప్



*దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 16,ప్రభాతవార్త:*


మండలంలోని అంకంపాలెం ఆశ్రమ గర్ల్స్‌హైస్కూల్ జిల్లా క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్ పరుగుపందెం పోటీలను ప్రిన్సిపల్ తోలం వెంకటేశ్వర్లు ఒలంపిక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి 70మంది అథ్లేట్స్ పాల్గొన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో 70 మంది అథ్లేట్లు పాల్గొన్నారని, రాష్ట్ర జాతీయ, స్థాయిలలో పథకాలు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. క్రీడలకు ఎప్పుడూ తన వంతు ప్రోత్సాహం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు అంకంపాలెం సర్పంచ్ కాక భరత్ బహుతులు ప్రధానం చేశారు. ఈ పోటీలకు అంకంపాలెం ఆశ్రమ గర్ల్స్ హైస్కూల్ పీఈటి జి. రవి ఆధ్వర్యంలో జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంధర్, డి. గిరి ప్రసాద్, నాగరాజు, మోడల్ స్కూల్ కోచ్ కృష్ణ పర్యవేక్షించారు. ఈనెల 23 వ తేదీన కామారెడ్డిలో జరుగు రాష్ట్ర పోటీలకు 30 మంది అథ్లెట్లను పంపుతున్నట్లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహిదర్ తెలిపారు.

## దేవాలయాల అభివృద్ధికి సహకరించాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలయాల నిర్మాణ కమిటి సభ్యులు కోరారు.దేవాలయాల నిర్మాణానికి విరాళాలు సేకరించడానికి వారు గ్రామస్థులను కలువగా ఎంతో సంతోషంతో తమకు సహకరిస్తున్నారని వారు అన్నారు.విరాళాల సేకరణలో భాగంగా శనివారం పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్ రూ.10016/- అందించారు.మరో వ్యాపారవేత్త నల్లగొండ లక్ష్మణ్ రూ.5016/- లు అందజేశారు.అదే విధంగా అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.కార్యక్రమంలో ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

## 18 సం॥ నిండిన ప్రతి ఒక్కరు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి



*దమ్మపేట ఏజెన్సీ,డిసెంబర్ 16,ప్రభాతవార్త:*

18 సంవత్సరాలు ప్రతి యువత ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎండి. ముజాహుద్దీన్ తెలిపారు. ఎస్ఎస్.ఆర్ - 2024 సంవత్సరానికి సంబంధించి తహసీల్దార్ ముజాహుద్దీన్ అన్ని రాజకీయ పార్టీలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అన్నీ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ఉద్యమం విద్యార్ధి లోకం నడిపించాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ఎంజియు సోషల్ వర్క్ శాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సంయుక్త ఆ్ధరవ్యంలో "సుస్థిర భవిష్యత్తు కొరకు పర్యావరణ కార్యాచరణ" అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే.అరుణప్రియ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన వక్త ఆచార్య డివి.రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ఐటి బెంగళూరు వారు మౌళిక సదుపాయాలు పార్యవరణంపై ప్రభావం అంశంపై ప్రసంగించారు. పర్యావరణహితమైన మౌలిక వసతుల రూపకల్పనకు మరిన్ని ప్రయోగాలు జరగాల్సిన అవసరం ఉంది అన్నారు.మౌళిక సదుపాయాల రూపకల్పన దేశగతిని ప్రగతిని నిర్దేశిస్తున్నప్పటికీ పర్యావరణంకి హాని సైతం అదే స్థాయిలో కారకంగా మారుతున్న సత్యాన్ని గ్రహించాలని అన్నారు.ఈ రంగంలో మెరుగైన పరిశోధనలు జరగాల్యిసన అవసరం ఉందని అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ప్రతినిధి శ్రీ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్ధి లోకం ఈ ఉద్యమాన్ని ముందుకు నడపాలని సూచించారు. పర్యావరణ వేత్త మిట్టపల్లి సురేష్ మాట్లాడుతూ పర్యావరణహి ఇతమైన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు.

## సత్తుపల్లిని జిల్లాగా ఏర్పాటు చేయాలి



*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

సత్తుపల్లిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి అందులో అశ్వారావుపేట, దమ్మపేట మండలాలను కలపాలని పేట వాసులు పలువురు ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. శనివారం సత్తుపల్లిలో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన హాజరు కాగా అక్కడకు వెళ్ళిన పేట వాసులు పలు అంశాలపై వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఆర్‌డిఓ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమంలో పాల్గొన్న అందరికి గుర్తింపును ఇస్తూ 250 గజాల నివేశ స్థలం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు నాగేశ్వరరావు, ఎస్‌కె ఫకీర్, కె మాధవరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మినర్సు, గోకినేపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 17న వినాయకపురంలో కంటి వైద్య శిబిరం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఈనెల 17న మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. వినాయకపురంలోని లిటిల్ బర్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉదయం 10గంటల నుండి శిబిరం ప్రారంభమౌతుందని ఈ శిబిరంలో సంపూర్ణ కంటి పరీక్షలు డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో జరుగతాయిని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా ఉచిత కంటి ఆపరేషన్ మరియు అతి తక్కువ ఖర్చుతో కళ్ళద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.




## 26న అరుణాచల గిరి ప్రదర్శనకు వేములవాడ నుంచి సూపర్ లగ్జరీ బస్సు

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 26న పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షణకు వేములవాడ బస్ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సును నడుపుతామని డిపో మెనేజర్ తెలిపారు. డిసెంబర్ 24వ తేదీ రాత్రి 8గంటలకు వేములవాడ బస్టాండ్ బయలుదేరిన బస్సు మరుసటి రోజు రాత్రి 9గంటల వరకు అరుణాచలంలో ఉంటుందని అన్నారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన తరువాత ఈ నెల 26వ తేదీ సాయంత్రం వేములవాడకు బయలుదేరుతుందని చెప్పారు. అరుణాచల గిరి ప్రదక్షణకు తెలంగాణ ఆర్టీసీ బస్సు ఒక్కొక్కరికి 4500 చొప్పున ప్యాకేజీ ఏర్పాటు చేసిందని, ఈ సదావకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## వన భోజనాల పోస్టర్ ఆవిష్కరించిన గౌడ సంఘం అధ్యక్షులు సంపత్



వేములవాడ, ప్రభాతవార్త.

నేడు ఆదివారం సంజీవయ్య పార్క్ నెక్లెస్ రోడ్డు, హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గోపా 42వ వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ గోపా ప్రెసిడెంట్ దూలం సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రంలో నెక్లెస్ రోడ్డులో గల సంజీవయ్య పార్కులో మధ్యాహ్నం 12గంటలకు కార్తీక వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసినందున గౌడ కుల బాంధవులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ వన భోజనాల కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, వివేక నందా గౌడ్, ప్రకాశం గౌడ్‌తోపాటు రాష్ట్రంలోని పలు పార్టీల గౌడ ముఖ్య నాయకులు హాజరు కానున్నారని తెలిపరు. జిల్లా కార్యవర్గ సభ్యుడు పులి రాజు గౌడ్, సభ్యులు కైరీ లింగయ్య గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్, వంగ తిరుపతి గౌడ్, గోపా సభ్యులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ప్రభుత్వ విప్‌గా ఆది శ్రీనివాస్ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకుల సంబురాలు



చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో చందుర్తి మండల కేంద్రంలో శనివారం జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వ విప్ కావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆది శ్రీనివాస్ నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేసేలా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ముందుండి పని చేసే అవకాశం రావడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు పద్మ, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, కనకరాజు, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, పొద్దుపొడుపు లింగారెడ్డి, పులి సత్యం గౌడ్, పుల్కం మోహన్, సంటి ప్రసాద్ తదితరులున్నారు.

## మల్లుపల్లి కాంగ్రెస్ నాయకుల ఔదార్యం



కొణిజర్ల,డిసెంబర్16,ప్రభాతవార్త:

మండల పరిధిలో గల మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలోతు శ్రీను ఇటీవల అనారోగ్య సమస్యలతో చనిపోవడం జరిగింది. వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కమిటీ నాయకులు పరామర్శించి వారిని ఓదార్చి దశదిన కార్యక్రమానికి క్వింటా బియ్యాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాపాల వెంకటి, ధర్మసోత్ కోటేష్, ఒర్సు సురేందర్, గుగులోతు కళావతి, బానోతు నర్సింహారావు, ముద్దంగుల వీరన్న, బానోతు రాములు, సంపంగి మాధవరావు, మాలోతు నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## యాసంగిలో ఆరుతడి పంటలను సాగు చేయాలి



మాద్దులపల్లి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):

యాసంగి సీజన్‌లో నీటి ఎద్దడి నివారణకు రైతులు ఆరుతడి పంటలను తక్కువ నీటితో ఎక్కువ మొత్తంలో సాగు చేయవచ్చునని మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ తెలిపారు. మాద్దులపల్లి మండలం చెర్వుపల్లి, దావారం గ్రామాలలో యాసంగి రైతులు సాగు చేసి వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నుంచి నవంబర్ మాసంలో వేసిన వేరుశనగ పైరు ప్రస్తుతం పూతదశలో ఉందని చివరి సారిగా అంతర కృషి చేసి హెక్టారుకు 500కిలోల జిప్సంను 5సెంటిమటర్ల లోతులో మొక్క దగర వేసి మట్టితో ఎగదోసిన అనంతరం నీరు పెట్టాలన్నారు. రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి మంచి దిగుబడి సాధించాలన్నారు. మోతాదాకు మించి ఎరువులు పురుగు మందులను వాడవద్దని, అలా చేస్తే లాభం కంటే ఎక్కువగా నష్టం కలిగించే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ప్రస్తుతం మినుము పంటను సాగు చేయవచ్చు. నిపియు 31రకం మినుము విత్తనములను సిఫారస్సు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్వతి, రైతులు కృష్ణారెడ్డి, స్టాలిన్ పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేయడం చట్టరీత్యా నేరం

తుంగతుర్తి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త):

గంజాయ సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ బ్రహ్మమురారి అన్నారు. శుక్రవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగతుర్తి ఎంపిడిఓ ఆఫీస్ గ్రౌండ్‌లో ఒక వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతూ గంజాయి తాగుతున్నాడని సమాచారం రాగా అట్టి వ్యక్తిని పట్టుబడి చేసి విచారించగా కడారి గణేష్ విద్యార్థి కొత్తగూడెం, తుంగతుర్తి మండలాని చెందిన వ్యక్తి అన్నారు. ప్రస్తుతం తుంగతుర్తి గ్రామం, మండలం అని తెలిపారు. కడారి గణేష్ అప్పుడప్పుడు హైద్రాబాద్‌కు వెళ్లి వచ్చే సమయంలో గంజాయి త్రాగుట అలవాటు అయినది. అప్పటి నుండి హైద్రాబాద్ వెళ్లి దూలిపేట ఏరియాలో గుర్తు తెలియని వారి వద్ద గంజాయి కొనుక్కుని వచ్చి ఎవ్వరికి తెలియకుండా దాచుకుని ఇంట్లో ఎవరికి తెలియకుండా దాచుకుని తన ఇంట్లో ఎవరికి అనుమానం రాకుండా గంజాయి త్రాగు చుండేవాడు. శుక్రవారం ఉదయం హైద్రాబాద్‌కు వెళ్లి దూల్‌పేట ఏరియాలో గుర్తు తెలియని వారి వద్ద పావు కిలో గంజాయిని రూ.1000లకు కొనుక్కుని తుంగతుర్తికి వచ్చినాడు. సాయంత్రం తుంగతుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో గ్రౌండ్‌లో ఎవ్వరూ లేనిది గమనించి కడారి గణేష్ వద్ద ఉన్న గంజాయి త్రాగుదామని ఉండగా పోలీస్ వారు అనుమానించి పట్టుకున్నామని తెలిపారు. జేబులో ఉన్న గంజాయి ప్యాకెట్ చూపించగా తహశీల్దార్ ఆదేశానుసారం ఎస్ఐ గారు ఎలక్ట్రానిక్ కాంటాను తెప్పించి గంజాయి ప్యాకెట్ ఉన్న గంజాయిని తూకం వేయగా 250గ్రాములు ఉన్నదని తెలిపారు.




## టిపిసిసి కార్యదర్శి రంగారావు జన్మదిన వేడుకలు



వైరా,డిసెంబర్16,ప్రభాతవార్త:

వైరా టిపిసిసి కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ ఎలక్షన్ క్యాంపెయిన్ కో కన్వీనర్ కట్ల రంగారావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కట్ల రంగారావుకి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం నాయకులు ప్రసంగిస్తూనత కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కార్యకర్తగా పేరుపొంది పార్టీలో ఎన్నో విభాగాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలు అండగా నిలబడి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల గౌరవంతో పార్టీని రాష్ట్రంలో అధికారం తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కట్ల రంగారావు మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, స్నానాల లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, వెంపటి రంగారావు, నంద్రు నాగరాజు, కట్ల సంతోష్, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, పానెం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల పుల్లయ్య, రేచర్ల విశ్వనాథం, బండ్ల కృష్ణ, కట్ల శ్రీకాంత్, యామాల కిరణ్, అంబటిపూడి రామకృష్ణ, దగ్గుపాటి రవి, షేక్ నజీర్, రేచర్ల చిన్న విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

### మతసామరస్యాన్ని చాటుకున్న ముస్లీం దంపతులు





వైరా,డిసెంబర్16,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా వైరా పట్టణానికి చెందిన షేక్ జాన్‌పాషా, మైబి దంపతులు అయ్యప్ప స్వాములకు మహా అన్నప్రసాద కార్యక్రమానికి రూ.10116లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పీఠం వద్ద జాన్‌పాషా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ, ముస్లీం ఐక్యత కోసం భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు జాన్‌పాషా దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శ్రీరామనేని శ్రీనివాసరావు, బాసాటి రామారావు, దార్న ఉపేందర్, రేచర్ల వెంకటేష్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన-పరామర్శలు

పెనుబల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన అవులూరి శివారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే



అదే గ్రామానికి చెందిన సింహాద్రి సత్యనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,



నివాళులర్పించారు. అలాగే టేకులపల్లి గ్రామానికి చెందిన తోట మంగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్నాటి భద్రారెడ్డి, ఆవిటి మారేశ్వరరావు, నాగళ్ళ నరసింహారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, తరిమల్ల సూర్యప్రకాశ్‌రావు, వేమిరెడ్డి రామకృష్ణారెడ్డి, నారుమళ్ళ లక్ష్మీబాబు, వేల్పుల వెంకట్, కోట



సుందరం, దుర్గం నాగేశ్వరరావు, కోట ప్రభాకర్, రాచూరి నాగేశ్వరరావు, కోట ప్రసాద్, దండే ఏడుకొండలు, తోట వెంకటేశ్వర్లు, చావల వెంకటేశ్వర్లు, శంకర్, కనగాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### తొలి, మలిదశ ఉద్యమకారులతో

# ముచ్చటించిన ప్రొ॥కోందదరామ్

**నిజమైన తెలంగాణ ఇప్పుడే సిద్ధించింది**

**ప్రొఫెసర్ కోదండరాం**

సత్తుపల్లి, డిసెంబర్ 16,(ప్రభాతవార్త): గత తొమ్మిదేళ్ల క్రితం మనం పొందినది భౌగోలిక తెలంగాణ మాత్రమే అని, అసలైన తెలంగాణ ఇప్పుడే సిద్ధించిందని తెలంగాణ ఉద్యమ జేఏసి అప్పటి రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. శనివారం దమ్మపేట మండలంలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న ఆయన మార్గ మధ్యలో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక కళాభారతిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి తొలి, మలి తరాల ఉద్యమకారులను ఆయన కలిసి ముచ్చటించారు. ప్రగతి భవన్ ఇనుప కంచెలను కూలదోస్తున్నప్పుడు

తెలంగాణ ప్రజలు తమ చుట్టూ ఉన్న ముళ్ల కంచెలు తొలగినట్లుగా భావించారు. ప్రజా భవన్‌లో వినతిపత్రాలు ఇవ్వడానికి వేలాది మంది ప్రజలు తరలి వచ్చి తమ బాధలు తెలియజేస్తున్నారన్నారు. హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద ఉద్యమ స్థలాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి మన సమస్యలపై గొంతుకలను వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఈ తొమ్మిదేళ్ల మనం ఏం కోల్పోయామో అవన్నీ ఈ ప్రభుత్వంఊ పొందగలమన్న నమ్మకం కలిగిందని అన్నారు. మన సమస్యలన్నీ ప్రభుత్వంతో చర్చించుకొని



సాధించుకుందామని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమం తొలి, మలి ఉద్యమ కారులు ప్రొఫెసర్ కోదండరామ్‌ను శాలువాలు కప్పి పూలమాలలు సత్కరించారు. అనంతరం సత్తుపల్లి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను పింగిలి సామ్యూల్, మధ్యాహ్న భో జన కార్మికుల సమస్యలను నిమ్మటూరు రామకృష్ణ

రిటైర్డు ఉద్యోగుల సమస్యలను వనమారెడ్డి, చెంచు రెడ్డి తదితరులు కోదండరామ్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఆనాటి జేఏసీ చైర్మన్, కన్వీనర్ చిత్తలూరి ప్రసాద్, కూకలకుంట రవి, సభ్యులు అదిల్, షరీఫ్, నాగావారి, మధుసూధన్ రాజు, ఐ. వెంకటేశ్వరరావు, పిల్లి మల్లికార్జున్, శరత్, సాగర్, అమీరుద్దీన్, పిచ్చయ్య, యనమల నాగరాజు, ధార ఏసురత్నం, జొన్నలగడ్డ రాజు, మలిదశ ఉద్యమకారులు బొంతు వెంకటేశ్వరరావు, కంచర్ల బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె చెన్నకేశ్వరరావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, సిపిఐ పార్టీ నాయకులు తడికమళ్ళ యోబు, సిపిఐ ఎంఎల్ నాయకులు గంట శ్రీను, అమర్లపూడి రాము, గోకినేపల్లి ప్రభాకర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా టిజేఏసి అధ్యక్షులు రంగరాజు, రాష్ట్ర జేఏసి నాయకులు ధర్మార్జున్, అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్‌రావు, సత్తుపల్లి లాయర్స్ అసోసియేషన్ నాయకులు బొర్రా వెంకట్రావు, నల్లగట్ల విజయ్‌కుమార్, జనార్ధన్ చారి, సుదర్శన్, తెలంగాణ ఉద్యమ పోరం నాయకులు బండి అంజిరెడ్డి, ఎల్ఎస్ రెడ్డి, శివ కృష్ణ, వెంకటేశ్వరరావు, జలగం యువసేన అధ్యక్షులు ఇనపనూరి శ్రీనివాసరావు, సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గ రాష్ట్ర సాధన ఉద్యమకారులు మరియు రిటైర్డు ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఉద్యోగ ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

# నూతనకల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

తల్లాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను శిక్షణ కోసం వచ్చిన ట్రైనీ కలెక్టర్ మయాంక్‌సింగ్ పరిశీలించారు. శనివారం ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవితో కలిసి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు






గ్రామంలో కొంత భాగం కలుషిత నీరు వస్తుందని ఫిర్యాదులు రావడంతో పరిశీలించారు. ఈ సందర్భగా గ్రామంలో ఇరు వర్గాలు ఓ దశలో మోహరించాయి. అనంతరం స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అక్కడి ప్రధానోపాధ్యాయుడిని పదవ తరగతి ఫలితాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూము శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి షేక్ ఎజాజ్, ఏపూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.




## కిష్టారంలో గ్రామ నిర్వహించిన ఆర్డీవో



సత్తుపల్లి, డిసెంబర్ 16,(ప్రభాతవార్త): సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామ పరిధిలో సింగరేణికి సేఫ్టీ ఫండ్ కోసం 36 ఎకరాల భూమిని సేకరించి ఇటీవల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ భూ సేకరణ ప్రాథమిక నోటిఫికేషన్‌ను శనివారం గ్రామ సభ అనంతరం జారీ చేయనున్నారు. ప్రాథమిక నోటిఫికేషన్ తరువాత తదుపరి చర్యగా భూ సేకరణ చట్టాన్ని అనుసరించి కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, కిష్టారం పీవో ఎంపి నర్సింహారావుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. పైన తెలిపిన భూమిలో సర్వే నంబర్‌లో కానీ, విస్తీర్ణంలో కానీ అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపాలని ఆర్డీవో గ్రామస్థులను కోరారు. సంబంధిత హక్కు దారులు కొన్ని అభ్యంతరాలను ఆర్డీవో దృష్టికి తీసుకురాగా, వాటి రికార్డులు పరిశీలించి ఆర్డీవో సరిచేయడం జరిగింది. గ్రామ సభలో కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ కొత్తగూడెం థావుర్యా, వెల్ఫేర్ ఆఫీసరన విజయ్ కుమార్, కిష్టారం గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటి టీమ్‌కు ఎంపికైన జేవీఆర్ విద్యార్థులు



సత్తుపల్లి, డిసెంబర్ 16,(ప్రభాతవార్త): స్థానిక జేవీఆర్ కళాశాల విద్యార్థులు ఈనెల 14, 15వ తేదీలలో కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన వాలీబాల్ (మెన్), ఖో ఖో వాలీబాల్ (ఉమెన్) కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ టీం ఎంపికలో జేవీఆర్ డిగ్రీ కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. విజయ్ కుమార్ తెలిపారు.శనివారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ జేవీఆర్ కళాశాల నుండి వాలీబాల్ క్రీడలకు బిఎ మూడవ సంవత్సరం చదువుతున్న ఎం. లక్ష్మణస్వామి, బిఎ మూడవ సంవత్సరం చదువుతున్న పి.సాయికుమార్, బిఎ సెకండ్ ఇయర్ డి. ప్రదీప్, వుమెన్స్ టీమ్‌కు బిఎ సెంకడ్ ఇయర్ చదువుతున్న ఎస్. చిలకమ్మలు ఎంపికైనట్లు తెలిపారు. ఒకే కళాశాల నుండి వాలీబాల్ టీమ్‌లో ముగ్గురు విద్యార్థులు ఉండటం అభినందించదగిన విషయమన్నారు. చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించడం అభినందనీయమని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె. విజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఎంపికైన విద్యార్థులను గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కన్వీనర్ దాకూరి బంగారి, మెంబర్స్ కె. మధు, విజయలక్ష్మీ, రవి కుమార్, ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ పి.రామచంద్రరావు, ఎగ్జామినేషన్ కో ఆర్డినేటర్ ఎం. రాంబాబు మరియు అధ్యాపకులు డా. బిఎం వినోద్ కుమార్, డా. ఎ. సారంగపాణి, రాజ్యలక్ష్మీ, పల్లా శ్రీనివాస్, జి. వీరారెడ్డిలను అభినందించారు.

## 18న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తల్లాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ఈ నెల 18న తల్లాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం గం. 1.00కు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి తెలిపారు. సమావేశానికి సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని, ప్రజాప్రతినిధులు కూడా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎంపిపి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు

## భారీగా హాజరైన క్రైస్తవ సోదరులు



*కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాలయేసు దేవాలయం 13వ,వార్షికోత్సవ వేడుకలను శనివారం సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.వేడుకలకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా విచారణ గురువులు వేడుకల విశిష్టతను వివరించారు.క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్య పరిచారు.క్రైస్తవ సోదరులు ప్రేమ, శాంతి, సమాధానం కలిగి జీవించాలని,



క్షమాగుణం కలిగి ఉండాలని ముఖ్య అతిధిగా హాజరైన ఖమ్మం బిషప్ ఉడుముల బాల,కొత్తలింగాల విచారణ గురువులు రెవ.ఫా.మారియో కోరారు.అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన దేవాలయం వార్షికోత్సవ వేడుకలో ఫాదర్లు రెవ.రెండ్ కె.ప్రకాష్,మేడికొండ స్లీవప్ప,విచారణ గురువులు,సంఘ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, కాటయ్య,పాలే నాగేశ్వరావు, రాంబాబు, రమేష్ ,బాలస్వామి, హెచ్చు రాంబాబు,భాస్కర్,సుందర్‌రావు, మందుల అనిల్, గాజుల ముత్తమ్మ,



నూకల కుమారి, సులోచన,జమలమ్మ,నాగులు,గుండ్ల సుధాకర్,గుండ్ల రమేష్,శ్యాం,యవ్వనస్తులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ముఖ్య అతిధిగా హాజరైన ఖమ్మం బిషప్ బాలకు,విచారణ గురువులు రెవ.ఫా.మారియో ను క్రైస్తవ సోదరులు,సంఘస్తులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.తొలుత కోలాటలతో కోలాహలంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఖమ్మం బిషప్ బాల కు అపూర్వ స్వాగతం పలికారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఇనుగుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన విజ్ఞాన్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు నోముల నాగేశ్వర్‌రావు ఇటీవల స్వర్గస్తుడు కావడంతో, 1984..85 విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్న నాటి స్నేహితులు మృతుడైన స్నేహితుని కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్,గ్రామ సర్పంచ్ రాంమూర్తి,ఎంపిటీసి తమ్మడపల్లి రజిని కుమార్,వార్డు సభ్యులు పరిపాటి రవీందర్ రెడ్డి,నోముల ప్రసాదు,నాల్లం ప్రకాష్‌తోపాటు బంధువులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నెమలిపురి గ్రామాన్ని సందర్శించిన ఎంపిడివో



*కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం నెమలిపురి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి శనివారం ముమ్మరంగా పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల,అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు.నిర్వహణ,విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజనం, విద్యాభోధన, సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలు, ఆరోగ్యం,పరిశుభ్రత, సదుపాయాలు వంటి అంశాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,అంగన్‌వాడీలను అడిగితెలుసుకున్నారు. పలు సలహాలు,సూచనలు కూడాచేశారు.అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.తొలుత షేడ్ నర్సరీని కూడా సందర్శించారు.గ్రామస్తులను సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 18న కామేపల్లి,కారేపల్లిలో విద్యుత్ వినియోగదారుల సదస్సులు

*కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారుల సదస్సులను ఈనెల 18న కామేపల్లి, సింగరేణిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకునిర్వహిస్తు న్నట్లు కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏడి వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు శనివారం తెలిపారు.విద్యుత్ సబ్ స్టేషన్‌ల వద్ద విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరణ,కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చటం,వోల్టేల హెచ్చు తగ్గులు, డిస్టిబూషన్ పెంపుదల,లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు,అదనపు లోడ్ క్రమ బద్ధీకరణ,సర్వీసు పేరు మార్పు,సర్వీసు రద్దు అంశాలను సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు.ఈ సదవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్‌పిడిసిఎల్ వరంగల్ చైర్‌పర్సన్ ఎన్‌వి.వేణుగోపాల్ ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారుల సదస్సులను నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.




## పెన్షనర్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

పెన్షనర్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్‌పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. పెన్షన్‌దారుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు గాను వచ్చే ఫిబ్రవరి నెలలో చేపట్టనున్న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు టిఏపిఆర్పిఏ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం అధ్యక్షుడు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కళ్యాణం నాగేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నాయని ఆయన విమర్శించారు. పెన్షనర్‌ల సమస్యలను పరిష్కరించాలని గత కొన్నేళ్ళుగా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆయన చెప్పారు. ఈపిఎస్ పెన్షన్‌దారులకు నెలకు రూ.9వేలు ఇవ్వాలని, లేనియెడల రానున్న రోజులలో ఉద్యమాలు మరింతగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు, కార్యదర్శి చీట్ల భాస్కరరెడ్డి, ఉపాధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, సంఘం నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, టి.విష్ణుమూర్తి, కోదండ రామారావు, మంకెనపల్లి నర్సింహరావు, ఎస్‌కే.బాష, కోటయ్య, రామయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల్లో సర్పంచ్‌లు... ఇబ్బందుల్లో కుటుంబాలు...

### - స్థిరాస్తులు అమ్ముకోవడానికి సిద్ధమైన సర్పంచ్‌లు...

### - 50 రోజుల్లో ముగియనున్న పదవీకాలం

*కల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులు చేసి పాలైనట్లు సర్పంచ్‌లు లబోదిబోమంటున్నారు. మరో 50 రోజుల్లో తమ పదవీకాలం ముగుస్తున్నందున అప్పులు సంగతి ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని 31 గ్రామ పంచాయితీలలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు ఏళ్ళ తరబడి బిల్లులు అందకపోవడం వలన సర్పంచ్‌లు లబోదిబోమంటున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయితీల నిర్వహణకే సరిపోతుందని గత సంవత్సరం సరిగా అభివృద్ధి పనులకు నిధులందక అప్పుల పాలైనట్లు సర్పంచ్‌లు అంటున్నారు. చేసిన పనులకు నిధులు అందక ఇబ్బందులు పడుతూ అప్పుల పాలైనట్లు సర్పంచ్‌లు కొందరు తెలుపుతున్నారు. నూతన ప్రభుత్వం కుదుటపడాలంటే మరో మూడు నెలలు పడుతుందని, పదవీ కాలం పూర్తవుతుందని ఆందోళోన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు భూమి తాకట్టు, బంగారం తాకట్టుతో అప్పులు తీసుకొచ్చి అభివృద్ధికి సహకరిస్తున్నామని సర్పంచ్‌లు




పేర్కొంటున్నారు. మండల పరిధిలోని పెద్ద, చిన్న పంచాయితీలు కూడా అప్పుల ఊబిలో కూరుకుని ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. అసలే అప్పులు చేసి గ్రామపంచాయితీ సర్పంచ్‌లుగా ఎన్నిక చేయడం జరిగిందని పేర్కొంటుండగా ఆపై అభివృద్ధికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు స్థిరాస్తులు పొలాలు తాకట్టు తో గ్రామాలు అభివృద్ధికి పాటుపడుతున్నామని వారు తెలుపుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు గత సంవత్సరం నుంచి నిలిచిపోవడం వలన ఆందోళన వ్యక్తం చేస్తున్నామని వార్తలు.

అప్పుల్లో ఆస్తులు.. తాకట్టులో స్థిరాస్తులు...

గత సంవత్సరంన్నర నుంచి ఖాతాలలో నిధులు పడేందుకు ప్రతి రోజు ఎదురుచూపులు చూస్తూ కన్నులు కాయలు కాస్తున్నాయని వివరిస్తున్నారు. కొద్దిగా జమైనా కూడా కరెంట్ బిల్లులు ట్రాక్టర్ రీ పేమెంట్లు వాటికే అయిపోతున్నట్లు పేర్కొంటున్నారు. 31 గ్రామపంచాయితీ సర్పంచ్‌లకు గాను ఒక్కొక్కరికి 15 నుంచి 20 లక్షల రూపాయల అప్పులు ఉన్నట్లు వివరిస్తూ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నామని వివరిస్తున్నారు. గ్రామాలలో మెయింటెనెన్స్ కొరకు నిధులు లేక ఏమీ చేయలేక స్థితిలో సర్పంచ్‌లుగా ఉన్నామని అంటున్నారు. ఇవన్నీ వివరిస్తున్న కనికరించే కార్యాలయాలు అధికారుల కనబడట్లేదని వివరిస్తున్నారు.

# నరసింహావతారంలో భక్తులను దీవించిన భద్రాద్రి రామయ్య

**-పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు వామనవతారంలో దర్శనమివ్వనున్న రాముడు**







**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి శనివారం దశవతారాలలోని నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు నరసింహావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి నరసింహావతార విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారము నిడివి స్వల్పకాలికమైనా .. భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్న వారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుండి విముక్తిని పొందుతారని భక్తులకు వివరించారు. నరసింహావతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు ఆదివారం వామనవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-పరవశింపజేసిన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో పరవశింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు మధిరకు చెందిన వనం వెంకటప్రసాద్ విష్ణు చిత్త విజయం - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన ఎన్.దీక్షిత కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 5.30 గంటల నుండి 6 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శ్రీగాయక అకాడమి వారి సంగీత కచేరి భక్తులను మంత్రముగ్గులను చేసింది. 6 గంటల నుండి 6.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన ప్రత్యూష కూచిపూడి నృత్యం ప్రదర్శన, 6.30 గంటల నుండి 8.30 గంటల వరకు రాజా తూము లక్ష్మీ నరసింహదాసు సంకీర్తనా సేవా సంం ఆధ్వర్యంలో సంకీర్తనార్చన - నృత్యప్రదర్శన, 8.30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శ్రీ శారద సంగీత నృత్య అకాడమీ వారి కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ వారిచే భక్త ప్రహ్లాద - నాటక ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయత్వంతో పరవశింపజేశాయి.

**-వామనావతారం విశిష్టత**

దేవతల సర్వ సంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామన రూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడువ అడుగుతో త్రివిక్రముడై బలి తలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వేదపండితుల ఉవాఛ.



# భూ సేకరణపై గ్రామసభ

**కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో రెవెన్యూ పరిధిలోని 36 ఎకరాల రెండు పావు గుంటల భూమిని సింగరేరణి వారు భూ సేకరణ నిమిత్తం నోటిఫికేషన్ ద్వారా లోగడ సేకరించారు. ఈ భూసేకరణలో ప్రాథమిక నోటిఫికేషన్‌ను కలెక్టర్ జారీ చేశారు. ఈ ప్రాథమిక నోటిఫికేషన్స్ తర్వాత తదుపరి చర్యగా భూ సేకరణ చట్టాన్ని అనుసరించి గ్రామసభ నిర్వహించారు. ఎవరికైతే సర్వే నంబర్‌లో కానీ, విస్తీర్ణంలో కానీ, పేరు విషయంలో కానీ అభ్యంతరం తెలుపుగలరని ఆర్డీవో కల్లూరు ను కోరారు. ఈ గ్రామసభలో ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఓసీ పీవో నరసింహారావు, సర్పంచ్ రేణుక ఈశ్వర్, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్యా, పాల్గొన్నారు.

# నరసింహావతారంలో పర్ణశాల రామయ్య



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు నరసింహావతారం విశిష్టతను వివరించారు. తన ప్రియ భక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారము నిడివి స్వల్పకాలికమైనా .. భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్న వారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుండి విముక్తిని పొందుతారని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన సీ.హెచ్.బంగారు లక్ష్మి ఆధ్వర్యంలో రుక్మిణి కళ్యాణం - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్చ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు వామనావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వేంసూరు,
ఏన్కూరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364